

16లో...

## ఇందిరమ్మ ఇండ్లను అనర్హుల కేటాయిస్తే చర్యలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**


డిండి, జూలై 25, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అనర్హులకు అవకాశం కల్పిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. శుక్రవారం ఆమె నల్గొండ

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 26, జూలై 2025 16 పేజీలు



వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ రైతులకు కాంప్లెక్స్ ఎరువులు భారంగా పరిణమించింది. అంతర్జాతీయ మార్కెట్లో ఫాస్ఫరస్, పొటాష్ ధరల పెరుగుదల తో కంపెనీలు కాంప్లెక్స్ ఎరువుల ధరలను ఈ సంవత్సరం కూడా పెంచాయి. ఎరువుల రకాన్ని బట్టి బస్తాకు గరిష్టంగా 150 రూపాయల వరకు పెరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులపై అదనపు భారం పడింది. ఒక విధంగా చెప్పాలంటే కోట్లలో భారం పడినట్లుగా చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లాలో వానాకాలం సాగు ప్రణాళిక ఖరారైంది. 9,23,500 ఎకరాలు సాగు చేస్తున్నట్లు అధికారులు అంచనా రూపొందించారు. కానీ ఎరువుల భారం రైతులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయనుంది.

# ఎరువుల భారం



2లో..

- పంటల సాగు ప్రణాళిక ఖరారు
- ఊపందుకున్న వానాకాలం వ్యవసాయ పనులు
- జిల్లాలో అందుబాటులో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా
- ఎరువుల కొరత లేకుండా చర్యలు

## పెరిగిన ధరలతో పెరుగుతున్న పెట్టుబడి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. చెరువులకు జలకళ సంతరించుకుంది. భూగర్భ నీటిమట్టం పెరిగింది. భూమిలో తేమ శాతం కూడా పెరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి ఎడమ కాలువకు నీరు కూడా విడుదల చేశారు. దీంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. దుక్కులు దున్ని కరిగట్లు చేశారు. నాట్లు వేసేందుకు నారుమళ్లు సిద్ధంగా ఉన్నాయి. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిలో విత్తనాలు కూడా వేశారు. వర్షాలకు వచ్చిన వరదలతో వ్యవసాయ భూములు నీటితో మునిగిపోయాయి.

# ఆగిన.. కమీషన్

- ఆర్థిక ఇబ్బందుల్లో రేషన్ డీలర్లు
- రూ.కోట్లల్లో పేరుకపోయిక కమీషన్ బకాయిలు
- నెరవేరని ఎన్నికల హామీలు
- ప్రభుత్వ ప్రకటన కోసం ఆశగా ఎదురు చూపులు

ప్రభాతవార్త-భువనగిరి

నిత్యం సమస్యల లోగిళ్ల నడుమ ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వహిస్తున్న రేషన్ డీలర్లకు గత ఐదు నెలలుగా కమీషన్ నిల్చిపోయింది. షాపులు నిర్వహిస్తే తప్పా కుటుంబాలు కడువని కొంత మంది రేషన్ డీలర్లు ప్రజా పంపిణీ వ్యవస్థనే నమ్ముకునే గత కొన్ని దశాబ్దాలుగా జీవన ప్రాణాలను నెట్టుకొస్తున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమీషన్ పెంచడంతో పాటు గౌరవ వేతనాలను చెల్లిస్తామన్న హామీ 20 నెలలు



2లో..

## సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకి అవగాహన కల్పించాలి



- పదవ తరగతి భవిష్యత్‌కి మొదటి మెట్టు
- భూ భారతి అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలన ద్వారా పరిష్కరించాలి
- జిల్లాలో యూరియా కొరత లేదు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

2లో...

మునగాల జులై 25 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని పి హెచ్ సి ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రి లో వైద్య సేవలు తీసుకుంటున్న నేపాలు నుంచి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలి



2లో...

ఆత్మకూరు(ఎం), జూలై 25 ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో లబ్దిదారులను నేరుగా

## ఎరువుల భారం

(మొదటి పేజీ తరువాయి..)

తిరిగి భూములను దున్ని కరిగట్టు చేసి వెదజల్లే పద్ధతిలో విత్తనాలను వేసేందుకు సిద్ధమవుతున్నారు. భారీ వర్షాలతో వచ్చిన వరదలకు రైతులు కొంతమేరకు నష్టపోయారు. ఈ క్రమంలో పెట్టుబడి కూడా పెరగనుంది. వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ రైతులకు కాంప్లెక్స్ ఎరువులు భారంగా పరిణమించింది. అంతర్జాతీయ మార్కెట్లో ఫాస్పరస్, పొటాష్ ధరల పెరుగుదల తో కంపెనీలు కాంప్లెక్స్ ఎరువుల ధరలను ఈ సంవత్సరం కూడా పెంచాయి. ఎరువుల రకాన్ని బట్టి బస్తాకు గరిష్టంగా 150 రూపాయల వరకు పెరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులపై అదనపు భారం పడింది. ఒక విధంగా చెప్పాలంటే కోట్లలో భారం పడినట్టుగా చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లాలో వానాకాలం సాగు ప్రణాళిక ఖరారైంది. 9,23,500 ఎకరాలు సాగు చేస్తున్నట్లు అధికారులు అంచనా రూపొందించారు. కానీ ఎరువుల భారం రైతులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయనుంది. సూర్యాపేట జిల్లాలో 6.17 లక్షల ఎకరాల సాగుభూమి ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించిన అంచనా ప్రకారము 4,85,125 ఎకరాలలో వరి సాగు చేసేలా ప్రణాళిక రూపొందించారు. వీటితోపాటు పత్తి, కంది, వేరుశనగ, మొక్కజొన్న, మిర్చి, చెరకు, ఆయిల్ ఫామ్ తో పాటు పండ్లు, కూరగాయలు కూడా సాగు చేసే ఎకరాలను ప్రణాళికలో పొందుపరిచారు. రైతులు డీఏపీ, యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. యూరియా పైనే కేంద్ర ప్రభుత్వం నియంత్రణ ఉంది. కాంప్లెక్స్ ఎరువుల లో రాయితీ లేకపోవడంతో ఆయా కంపెనీలు తయారీ ఖర్చు ఆధారంగా ధరలు నిర్ణయిస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి 202013 రకం గత సంవత్సరం 1300 రూపాయలు ఉండగా ఈ సంవత్సరం 1350 కి పెరిగింది. 143514 గత సంవత్సరం 1650 రూపాయలు కాగా ఈ సంవత్సరం 1800 రూపాయలకు పెరిగింది. 102626 గత సంవత్సరం 1570 రూపాయలు కాగా ఈ సంవత్సరం 1720 రూపాయలకు పెరిగింది. యూరియా 45 కిలోల బస్తా తయారీకి 1614 రూపాయలు ఖర్చు కాగా కేంద్రం బస్తాకు రూ. 1357.50 రాయితీ భరించి రైతులకు రు 266.50 కు అందిస్తుంది.

కాంప్లెక్స్ ఎరువుల తయారీలో పొటాష్, ఫాస్పరస్ దేశీయంగా లభించక విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో బస్తాకు 50 రూపాయల నుంచి 150 రూపాయల వరకు పెరిగింది. ఈ క్రమంలో రైతులపై భారం పడనుంది. ప్రభుత్వ మాత్రం రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచామని ప్రకటించినప్పటికీ ధరలు పెరగడంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. సేంద్రియ ఎరువులు వాడాలని వ్యవసాయ శాఖ అధికారులు కూడా సూచిస్తున్నారు. దీంతో అధిక దిగుబడి సాధించవచ్చు అని పేర్కొంటున్నారు. రైతులకు గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారులు సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో 10,000 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచారు. ఇతర ఎరువులు కూడా అందుబాటులో ఉంచారు. ఎరువుల కొరత ఏర్పడితే కంట్రోల్ రూమ్ నెంబర్ 8977741771 కి కాల్ చేసి తమ సమస్యను తెలియజేసుకోవచ్చు. వర్షాలు బాగా కురుస్తుండడంతో వ్యవసాయ శాఖ అధికారులు ఖరారు చేసిన ప్రణాళిక కంటే ఎక్కువ ఎకరాలలో వరి సాగు చేసే అవకాశం ఉంది. యూరియా కూడా అనుకున్న దానికంటే ఎక్కువగానే ఉపయోగించవచ్చు. ఇప్పటికే యూరియా లైసెన్సుడు ఎరువుల షాపులలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో కూడా రైతులు తీసుకుంటున్నారు. సరిపడా అందుబాటులో ఉంచామని అధికారులు పేర్కొన్నారు.

## ఆగిన కమీషన్

(మొదటి పేజీ తరువాయి..)

గడిచిపోతున్నా నెరవేరకుండా పోయింది. ఇచ్చిన హామీ నెరవేరకపోయినా ఇచ్చే కమీషన్ సైతం నెల వారీగా చెల్లించకుండా జాప్యం చేస్తుండటంతో ఆర్థిక ఇబ్బందుతో రేషన్ డీలర్లు కొట్టుమిట్టాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దశాబ్దాల తరబడి ప్రజా పంపిణీ వ్యవస్థలో కొనసాగుతున్న రేషన్ డీలర్లకు క్వింటాకుకు కమీషన్ కేవలం రూ. 20 ఉండేది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో ఏకంగా రూ. 50 పెంచి రూ. 70 చొప్పున ప్రతి రేషన్ డీలర్‌కు చెల్లింపులు చేసింది. మరోమారు 2022లో మరో రూ. 70 పెంచి క్వింటా రేషన్ బియ్యంకు పంపిణీ చేసినందుకు గాను క్వింటాకు రూ. 140 కమీషన్ అందించి కొంత ఉపశమనం కల్పించింది. ప్రభుత్వం ఒకవైపు ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టవంతం చేసే దిశగా అడుగులు వేస్తున్నా రేషన్ డీలర్ల కమీషన్ మాత్రం పెరుగడం లేదు. వచ్చే కొద్ది పాటి కమీషన్ సైతం ఐదు నెలలుగా నిల్చిపోవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ. కోట్ల బాకాయిలు పేరుకపోయాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 2122 రేషన్ షాపులు కొనసాగుతున్నాయి. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 షాపులు ఉండగా వాటి పరిధిలో మొత్తం 218963 బిపిఎల్ కార్డులకు గాను 4505.932 మెట్రిక్ టన్నుల బియ్యంను పంపిణీ చేస్తున్నారు. అలాగే సూర్యాపేట జిల్లాలో 610 షాపులు ఉండగా వాటి పరిధిలో మొత్తం 326057 బిపిఎల్ కార్డులకు గాను 6255.312 మెట్రిక్ టన్నుల బియ్యంను పంపిణీ చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 997 షాపులు ఉండగా వాటి పరిధిలో మొత్తం 484210 బిపిఎల్ కార్డులకు గాను 9572.956 మెట్రిక్ టన్నుల బియ్యంను పంపిణీ చేస్తున్నారు. దొరికిన చోటల్లా అప్పులు.. సప్పులు చేసి షాపుల కిరాయిలు, రేషన్ బియ్యం దిగుమతి హామాలీ చార్జీలు, గుమ్మస్తా చార్జీలు, విద్యుత్ బిల్లులు రేషన్ డీలర్లు చెల్లిస్తూ డీలర్లు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్నట్లు సంకేతాలు ఇస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన కమీషన్ పెంపుతో పాటు ఇస్తామన్న గౌరవ వేతనం 20 నెలలుగా కార్యరూపం దాల్చడం లేదు. ప్రభుత్వం ప్రకటించి అమలు చేసే సంక్షేమ పథకాల్లో కీలకమైనది ప్రజా పంపిణీ వ్యవస్థనే. రేషన్ డీలర్ల ద్వారా ప్రతి నెల రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేస్తూ ప్రభుత్వానికి సానుకూల వాతావరణం గ్రామాల్లో నెలకొనేందుకు రేషన్ డీలర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమ్మా హస్తం పేరిట రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసిన 9 రకాల నిత్యవసర సరుకులను తిరిగి పంపిణీ చేసేలా పునరుద్ధరణ చేయడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కమీషన్ పెంచడంతో పాటు ప్రకటించిన గౌరవ వేతనంను రేషన్ డీలర్లకు అందేలా ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

## సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకి అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

వలస వచ్చిన భవాని దేవి, మునగాల వాసి వెంకట్రాములు తో మాట్లాడి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. టి హబ్, ఫార్మసి స్టోర్, లేబర్ రూమ్ పరిశీలించారు. ఎ యన్ ఎం, ఆశ కార్యకర్తలు సీజనల్ వ్యాధులపై ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసూతి సేవలు పెంచేలా వైద్యాధికారులు కృషి చేయాలని అన్నారు. డెంగ్యూ సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు చేస్తూ పరిశుభ్రత పాటించాలని కోరారు. డెంగ్యూ వ్యాధి గుర్తిస్తే వారి ఆవాసం నుండి 100 మీటర్ల పరిధిలో శానిటేషన్ చేపించటం జరుగుతుందని తెలిపారు. వనమహోత్సవం లో భాగంగా మునగ మొక్కని నాటి సర్వ రోగ నివారణి మునగ చెట్టు అని మునగ యొక్క లాభాలు తెలిసేలా ఆ చెట్టు వద్ద బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐరన్ లోపం తో ఉన్న మహిళలకి మునగ చాలా ఉపయోగం అని తెలిపారు. పదవతరగతి ఫలితాలు భవిష్యత్ ని నిర్ణయించే మొదటి అడుగు అని బోర్డు పరీక్షలు అంటే భయపడకుండా బాగా చదివి మంచి మార్కులు సాధించాలని ఆయన అన్నారు. అనంతరం మునగాల మండల కేంద్రం లోని జడ్పీ హెచ్ ఎస్ పదవ తరగతి లో జరుగుతున్న తెలుగు సబ్జెక్ట్ ని విద్యార్థులచే చదివిపించారు. తెలుగు పదాలు చెప్పి విద్యార్థులతో రాపించారు. మాతృ భాష అయిన తెలుగు భాషపై విద్యార్థులు పట్టు సాధించాలని అలాగే బేసిక్ మ్యాథ్స్ కూడా చేసేలా విద్యార్థులను తయారు చేయాలని ఉపాధ్యాయులకి సూచించారు. పదవ తరగతిలోనే ఇంటర్ ఎంపీసి చదవాల, బై పి సి చదవాలా, ఇంకా ఏమైనా చదవాలా అని నిర్ణయించుకొని దానికి అనుగుణంగా ఇప్పటి నుంచి చదవాలనిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీలు పరిష్కరణ కొరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి లో పరిశీలించెందుకు రెండు బృందాలు ఏర్పాటు చేసి వేగవంతంగా పరిష్కరించాలని కోరారు. అంతకుముందు ఆర్జిల వారీగా రికార్డులు జతపర్చాలని తెలిపారు. విద్య సంవత్సరం ప్రారంభం అయినందున సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని తెలిపారు. రెసిడెన్సీ సర్టిఫికెట్ కొరకు ధరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన నేలమర్రి వాసి విద్యార్థి రాహుల్ కి నోట్ బుక్ అందజేశారు. జిల్లాలో యూరియా, డి ఎ పి కొరత లేదని సరిపోను నిల్వలు ఉన్నాయని, ఈ వారంలోపు ఇంకా దిగుమతి అవుతుందని యూరియా ఎం ఆర్ పి ధర కే కొనుగోలు చేయాలని రైతులకి సూచించారు. వ్యవసాయ అధికారులు నానో యూరియా పట్ల రైతులకి అవగాహన కల్పిస్తే సాగు ఖర్చులు తగ్గుతాయనిచెప్పారు.

మునగాల మండలంలో 5700 ఎకరాలు లో ప్రత్తి, 760 ఎకరాలులో వరి సాగు చేసారని ఇప్పటికే మొదటి విడత కింద అందరికి యూరియా పంపిణీ చేశామని ఇంకా మండలంలో 5200 యూరియా సంచులు ఉన్నాయని ఈ స్టాక్ ఇంకా 20 రోజులకి సరిపోతుందని ఇంకో నాలుగు ఐదు రోజులలో మార్కుఫెడ్ నుంచి లోడ్లు వస్తాయని మండల వ్యవసాయ అధికారి కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి, ఎంపిడిఒ రమేష్ దీన్ దయాల్, మెడికల్ అధికారి రవీందర్, వ్యవసాయ అధికారి రాజు, ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ లు రామారావు, మంజుల, ఉపాధ్యాయులు విద్యా భవాని, అధికారులు, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలన్నారు. డబ్బుల విషయంలో మీరు ఆందోళన చెందవద్దని బేస్మెంట్ పనులు పూర్తి చేసిన వెంటనే మీ అకౌంటులలో డబ్బులు జమవుతాయన్నారు. ఇంటి నిర్మాణ పనులు ప్రారంభానికి మీ వద్ద డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా తీసుకుని నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మేస్త్రీలు, ఇసుక, ఐరన్, కంకర, ఇటుక తదితర అవసరమైన మెటీరియల్ ను తక్కువ ధరకు ఇచ్చేందుకు యాజమాన్యాలతో కమిటీలు వేశామని అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. వివిధ దశలవారీగా పూర్తయిన ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు తీసి అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాముల నాయక్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను అనర్హులకు కేటాయిస్తే చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)



జిల్లా గుండ్లపల్లి (డిండి) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీల వారిగా నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే అందుకు బాధ్యులైన వారిని అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా తయారీలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సీరియస్ గా తీసుకోవాలని, అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదటే ఇందిరమ్మ ఇండ్లకు సిఫారసు చేయాలన్నారు. ఎల్ 3 నుండి ఎల్ 1 కు వచ్చి మంజూరైన ఇండ్లను తక్షణమే గ్రౌండ్ చేయా లని ఆదేశించారు. డిండి మండలం లో ఎల్ 3 జాబితా పై మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్త జాబితాను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఇల్లు మంజూరై కట్టుకునేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేని మహిళలకు స్వయం సహాయక మహిళ సంఘాల నుండి రుణమిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అలాంటి వారి జాబితాను తక్షణమే సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఇల్లు మంజూరైనప్పటికి నిర్మించుకునేందుకు ఇష్టం లేనివారి నుండి స్పష్టంగా ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మండల ప్రత్యేకాధికారి డీటీడీబ్ల్యూఓ చత్రు నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో వెంకన్న ఈ సమీక్షకు హాజరయ్యారు.

# అంతర్రాష్ట్ర బైకు దొంగల ముఠా అరెస్టు

20 బైకులు, 7 సెల్ఫోన్లు, బంగారం స్వాధీనం
దొంగల వివరాలను వెల్లడించిన
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**హాలియా, ప్రభాతవార్త జులై 25** జిల్లాతో పాటు, ఇతర ప్రాంతాల్లో బైక్ లను చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠాను హాలియా పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం నల్గొండ జిల్లా హాలియా పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పట్టుబడిన బైక్ దొంగలు వివరాలను నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మంచికల్లు గ్రామానికి చెందిన దేవన బోయిన శ్రీను, వేముల నాగరాజు అనే వ్యక్తులు కలిసి నల్గొండ జిల్లాలోని హాలియా మిర్యాలగూడ పట్టణం ఆంధ్ర ప్రాంతంలోని మాచర్ల గుంటూరు రెంటచింతల కారంపూడి ప్రాంతాల్లో పార్కు చేసిన బైక్లను లక్ష్యంగా చేసుకొని వాటికి నకిలీ తాళం చెవిలో తయారుచేసి చోరీ చేస్తున్నారు. వీరిలో దేవనబోయిన శ్రీను పై గతంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రంలో 6 బైకుల దొంగతనం కేసు నమోదు అయ్యాయి. అనుముల మండలం, అలీ నగర్ కు చెందిన మహ్మద్ జానీ అనే వ్యక్తి హాలియా, నిడమనూరు, హైదరాబాదులోని ప్రాంతాల్లో ఆర్టీసి బస్టాండ్ లో పార్క్ చేసిన బైక్లను లక్ష్యంగా చేసుకొని వాటికి నకిలీ తలన సృష్టించి దొంగతనాలను చేసేవాడు. ఈనెల 19న హాలియా బస్టాండ్ వద్ద ఓ వ్యక్తి పార్క్ చేసిన బైకు చోరీ గురి కావడంతో అదే రోజు హాలియా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారణ జరపగా ఈ నెల 24న అనుముల మండలం అలీ నగర్ చెక్పోస్ట్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా బైక్ చోరీల విషయం ఒప్పుకున్నాడు. త్రిపురారం పోలీస్స్టేషన్ పరిధిలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో మరో బైక్ చోరీ ముఠాను త్రిపురారం పోలీసులు అరెస్ట్ చేశారు. అడవిదేవుల పల్లి మండలం బాలెంపల్లి గ్రామానికి చెందిన రమావత్ వంశీ, కుర్ర తుల్సి, కొల్లపూడి వంశీ, దామరచర్ల మండలం నర్సాపూర్ కు చెందిన ధీరావత్ వంశీ, మునోత్ కిరణ్, హైదరాబాద్ తుర్కయంజాల్ కు చెందిన కనపర్తి ప్రవీణ్ అనే వ్యక్తులు కలిసి నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో, ఆంధ్ర ప్రాంతంలోని గుడివాడ, గురజాల బైకు దొంగతనాలు, ఎర్రగుంటపాలెంలో బంగారు గొలుసు స్నాచింగ్ చేశారు. త్రిపురాల మండలం లోని పలు ప్రాంతాల్లో ఇటీవల బైక్ చోరీలు జరుగుతుండగా శుక్రవారం మండల పరిధిలోని బాబు సాయి పేట ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆరుగురు వ్యక్తులు



అనుమానాస్పద స్థితిలో కనిపించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వివిధ ప్రాంతాలు చేసిన చోరీ వివరాలను పోలీసు ముందు ఒప్పుకున్నారు. దీంతో వారి వద్ద నుంచి సుమారు 11.80 లక్షల విలువగల సొత్తును రికవరీ చేశారు. మొత్తం 9 మంది నుంచి పలు కేసుల్లో 20 బైకులు, సెల్ఫోన్లు, 2 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో దేవన బోయిన శ్రీను వేముల నాగరాజు , మహమ్మద్ జానీలను శుక్రవారం అరెస్టు చేసి జుడీషియల్ రిమాండ్ కు పంపారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో దొంగతనాలు జరగకుండా కట్టినిగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. బైక్ దొంగలను పట్టు కోవడానికి కృషి చేసిన పలువురు పోలీస్ సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సీఐ, ఎస్ఐ లు , సిబ్బందిని అభినందించారు. సమావేశంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి, హాలియా, త్రిపురారం ఎస్ఐలు బండి సాయి ప్రశాంత్, నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

..సిఐ జి.చరమందరాజు



**హుజూర్నగర్టౌన్ జూలై 25 ప్రభాతవార్త** హైటెక్ దొంగతనాలు జరుగుతున్న పరిస్థితుల్లో బ్యాంక్ అధికారులు, బంగారు షాపుల యజమానులు రక్షణ ఏర్పాట్లు, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దొంగతనాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సిఐ జి.చరమందరాజు అన్నారు. పట్టణంలోని పలు బ్యాంకులు, బంగారు షాపుల దుకాణములను ఆయన శుక్రవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైటెక్ పద్ధతుల్లో టెక్నాలజీని ఉపయోగించి దొంగతనాలు చేసేవారు పెరిగిపోయారని, బ్యాంక్ అధికారులు ఏటిఎంల వద్ద, సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటుతోపాటు స్ట్రాంగ్రూం, లాకర్ల తనిఖీ నిర్వహించుకోవా లని తెలిపారు. అలాగే బ్యాంకుల వద్ద, ఏటిఎంల వద్ద సిసి కెమెరాలు నాణ్యమైనవి ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా చూసుకోవాలన్నారు. బంగారుషాప్ల దుకాణ యజమానులు తమ షాపులకు అలారం వచ్చే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని దుకాణాల ముందుభాగం గ్రిల్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించా రు. గుర్తు తెలియని వ్యక్తుల వద్ద బంగారు ఆభరణాలు కొనుగోలు చేయవద్దని, షాపుల వద్ద ఎవరైనా అనుమానాస్పదస్థితిలో కనిపిస్తే సమాచారం అంది ంచాలని కోరారు.

## నకిలీ మద్యం కేసులో 7 గురి రిమాండ్

హుజూర్నగర్టౌన్ జూలై 25 ప్రభాతవార్త



హుజూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మేళ్లచెరువు మండలం రామాపురంలో వెలికిచూసిన అక్రమ మద్యం కేసులో 7గురిని అరెస్ట్ చేసి రిమాండ్కు తర లించినట్లు ఎక్సైజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్నిరోజుల క్రిందట మేళ్లచెరువు మండలం రామాపురంలో నకిలీ మద్యం తయారు చేస్తున్న ప్రాంతంపై రాష్ట్ర స్పెషల్ టాస్క్ఫోర్స్ ఆధ్వర్యంలో దా డి చేసి పలువురిని అరెస్ట్ చేయడంతోపాటు నకిలీ మద్యాన్ని అందుకు ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు విచారణలో భాగంగా మేళ్ల చెరువు మండలం రామాపురంలో దాడులు చేయగా రంగిశెట్టి సైదేశ్వరరావు అనే వ్యక్తి ఇంటి వద్ద ఆరు కాటన్ల నకిలీ మద్యం,అలాగే అతని స్నేహితుడైన ప్రవీణ్, సురేష్ల వద్ద నుంచి 30 లీటర్ల స్పిరిట్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వారిని విచారించగా డీలర్ కొట్టె నర్సింహారావు త న బంధువుల పొలంలో 50 కాటన్ల మద్యం పాతిపెట్టి ఉంచగా పట్టుకున్నామని అలాగే అతనికి సహకరించిన నాగసైదేశ్వరరావు, వీరభద్రం, గురవయ్యల ను అరెస్ట్ చేశామన్నారు. ఇప్పటి వరకు నకిలీ మద్యం విషయంలో మూడు కేసులు పెట్టి 16 మంది నిందితులపై కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేశామన్నారు. ఈ కేసుల్లో 870 లీటర్ల స్పిరిట్, 100 కాటన్ల ఎంసి విస్కీ పేరుతో ఉన్న నకిలీ మద్యం, హీల్స్, లేబుల్, క్యాప్స్లతోపాటు ఒక ట్రాక్టర్, ట్రాలీ, వెర్నా కారు, స్కూటిని సీజ్ చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐల జగన్మోహన్రెడ్డి,వెన్నెల,డిటిఎఫ్ సిఐ స్టీవెన్సన్,ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది రుక్మారెడ్డి, ధనుంజయ్, నరేష్, నాగరాజు, రవి, మధు, నాగయ్య,గోపిరెడ్డి,బాలు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ ని నయం చేసే బాధ్యత మాది..

జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**నాగార్జునసాగర్.ప్రభాతవార్త.జులై 25:** టీబీ వ్యాధి సోకినట్లయితే నయం చేసే బాధ్యత మాది అని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం నాడు నాగార్జునసాగర్ లోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ను,బస్తీ దవఖానను ఆయన సందర్శించారు. బస్తీ దవఖాన పరిధిలో ట్రీట్మెంట్ పొందుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దత్తత తీసుకున్న పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. టిబి ఒకరి నుండి మరొకరికి సోకకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సాగర్లో అర్బన్ సెంటర్, బస్తీ దవఖానాలను సందర్శించానని తెలిపారు. టీబీ సోకిన వారికి నయం చేసే బాధ్యతను వైద్య ఆరోగ్య శాఖ తీసుకుంటుందని అయితే తాము అందజేస్తే మందులను పూర్తి కోర్సును వాడాల్సి ఉంటుందన్నారు. డయాబెటిక్, హైపర్ టెన్షన్,గతంలో టీబీ మందులు వాడిన వారు, గతంలో కరోనా వచ్చినవారు,పొగ తాగే వారు, 60 సంవత్సరాలు నిండిన వారు,చిన్నారులకు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని వీరికి టిబి సోకే అవకాశం ఉందన్నారు. వీరికి టిబి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు వీరికి తెమడ పరీక్ష ద్వారా గాని ఎక్సరే ద్వారా గాని పరీక్షలు నిర్వహించి పాజిటివ్ ఉన్నట్లయితే వెంటనే చికిత్స ను అందజేస్తామన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 13 ఆర్ బి ఎస్ కే వాహనాలు,మూడు 102 వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. టీబీ సోకిన వారికి పూర్తిగా ఉచిత పరీక్షలు,ఉచిత చికిత్స అందజేస్తున్నామన్నారు. దాంతోపాటు ఎన్జీవోల సహకారంతో పోషక విలువలు పెంచే విధంగా న్యూట్రిషన్ కిట్స్ ను కూడా అందజేస్తూ దానితోపాటు పోషణ యోజన కింద నెలకు వెయ్యి రూపాయల చొప్పున అందజేస్తున్నామన్నారు. టీ బీ అనేది కరోనా ఎలా సోకుతుందో అదే విధంగానే సోకుతుంది కాబట్టి టీబీ ఉన్నవారు జన సమూహం లోకి వెళ్ళినప్పుడు, ఇంటి సభ్యులతో ఉన్నప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించారు. టీబీ అనేది చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని భయాందోళనకు గురి కావలసిన అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకొని టీబీ రహిత నల్గొండ జిల్లాగా తీర్చిదిద్దాడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అర్బన్ సెంటర్, బస్తీ దవఖాన సిబ్బంది గంగాబాయి, ఝాన్సీ, లింగయ్య, తిరుమల చారి, బాలరాజు తదితరులు ఉన్నారు.

## సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలి...

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

**నిడమనూరు ప్రభాతవార్త జులై 25** మండల కేంద్రానికి చెందిన రైతు వేదికలో మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులో మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని శుక్రవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంక సత్యం అన్నారు. రైతులకు రసాయనికి ఎరువులు వాడుకోవడం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతుందని అన్నారు. రాబోయే రెండు మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడ లేకుండా పోతుందని అందువల్ల భూసారాన్ని పరిరక్షి ంచుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య, మండల వ్యవసాయ అధికారి, ముని కృష్ణయ్య, మద్రాస్ ఫెర్టి లైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మిర్యాలగూడ అడిషనల్ మేనేజర్ రామారావు, స్థానిక ఏ ఈ ఓ దండెం విజయచంద్ర, ఏ ఈ ఓ అనిల్, క్రాంతి కుమార్, మహేష్, రాజన్న గూడెం మాజీ సర్పంచ్ ముంగి జ్యోతి శివ మారయ్య, ఓబుల్ నేని రామకృష్ణ రావు, ఉన్నం, శ్రీనివాసరావు, చామల యాదగిరి రెడ్డి, మోసాల శ్రీను వెంకటేశ్వరరావు, చరక శ్రీను, సుధాకర్ రావు, పోలే రవి, జాజు పీరయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుల పంపిణీ



*నడిగూడెం, జూలై 25, ప్రభాతవార్త:*

స్థానికంగా రైతు వేదికలో శుక్రవారం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆగస్టు 10 వరకు రేషన్ కార్డులను అందజేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 14న తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిన అనంతరం మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కార్డుల పంపిణీ కొనసాగుతుంది. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ సరిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వారికి పంపిణీ చేయడంతో ఇబ్బందులు తొలగాయి. ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి. కార్డులను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఆక్రమించారంటూ ఆందోళన.



*కోదాడ, జూలై 25, ప్రభాతవార్త*

:మండల పరిధిలోని గుడిబండలో మాజీ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి గతంలో తన అధికారాన్ని అడ్డంపెట్టుకోని తమ భూమిని ఆక్రమించారని ఆరోపిస్తు ఆ స్థలంలో నిర్మించిన ఇంటిపైకి అదే గ్రామానికి చెందిన మాధవరపు లక్ష్మయ్య కుటుంబ సభ్యులు శుక్రవారం దాడికి దిగారు. గేట్లను పగలకొట్టి ఇంట్లోకి వెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని ఇరు వర్గాల వారికి సర్ది చెప్పి అక్కడి నుండి పంపి వేశారు. వివరాలలోకి వెళితే గ్రామంలో 452 సర్వే నెంబర్లో 3.7 గుంటల భూమి ఉంది. ఆ భూమిలో 1.9గుంటల భూమి తమదని నాయి బ్రహ్మణులు చెబుతుండగా, కాదు భూమి అంతా తమదేనని చింతాకవితారాధారెడ్డి కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దీనిపై గత నాలుగేళ్లుగా ఇరువురి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇదే విషయమై గత ఏడాది జనవరిలో కవితారాధారెడ్డిపై దాడి జరిగింది. అయితే లక్ష్మయ్య కుటుంబ సభ్యులు 1.9 గుంటల భూమిపై తాజాగా కోర్టు తమకు ఇంజక్షన్ ఆరర్ ఇచ్చిందంటూ గేటు తాళం పగలకొట్టి ఆక్రమణకు యత్నించారు. హైకోర్టులో తమకు స్టే ఆర్థర్ ఉండగా గేటు తాళం పగలకొట్టడం ఎంటని కవితారాధారెడ్డి కుటుంబ సభ్యులు వారితో వాగ్వివాదానికి దిగారు. దీంతో గొడవ పెద్దది అవుతుండటంతో రూరల్ పోలీసులు అక్కడికి చేరుకొని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందో బస్తు ఏర్పాటు చేశారు. సదరు భూ పంచాయతీపై కోరులో పూర్తిగా క్లియరెన్స్ ఆర్డర్స్ వచ్చేంత వరకు. ఆ ఇంటిలో ఎవరు ఉండటానికి వీలు లేదని చెప్పి పోలీసులు అక్కడి నుండి పంపించారు. అధికార పార్టీ అండదండల తోనే దాడులకు దిగుతున్నారు.......గ్రామానికి చెందిన అధికారపార్టీ నాయకుల అండదండలు, ప్రాద్బలంతోనే తమ ఇంటిపై దాడులు చేస్తున్నారని మాజీ ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి ఆరోపించారు. ఆమె నివాసం లో విలేకరులతో మాట్లాడుతూ 1971 నుండి ఆ భూమిపై తమ కుటుంబ సభ్యులమే హక్కుదారులుగా ఉన్నామని తెలిపారు. కోర్టు స్టే ఆర్డర్ ఉన్న ఇంటిపైకి దౌర్జన్యంగా ఎలా వెళతారని ఆమె ప్రశ్నించారు. ధరణి భూ ప్రక్షాళన సమయంలో వారికి వచ్చిన 1బితో భూమి తమదని అంటున్నారని అన్నారు. ఆ తర్వాత రెవిన్యూ అధికారులు సర్వే చేసి లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు భూమి లేదని నివేదిక కూడ ఇచ్చారని పేర్కొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



*నడిగూడెం, జూలై 25, ప్రభాతవార్త:*

వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని నడిగూడెం పల్లె దావఖానా డాక్టర్ హరినాధ్ తెలిపారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను వైద్య సిబ్బందితో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాలను,డైనింగ్ హాల్ ను పాఠశాల పరిసరాలను పరిశీలించారు.అనంతరంమాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలువ ఉన్నట్లయితే దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు వస్తాయని, కావున పరిసరాలలో పనికిరాని గుంటలు, లోతట్టు ప్రదేశాలు నీటి నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు.పాత బావులను పుడ్చెయాలని, ముఖ్యం గా ఎండాకాలం వాడిన కూలర్లలో నీరు తీసేయాలని, చెత్తాచెదారం మురుగు కాలంలో చేరకుండా చూసుకోవాలని, కంప చెట్లను పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. మరుగుదొడ్ల గాలి గొట్టాలకు మెష్ కట్టించాలని, ఇంటి ఆవరణలోని పనికిరాని వస్తువులను పరిశీలించి నీరు నిలవకుండా తొలగింపజేయాలని సూచించారు.ఇండ్లలో నీరు నింపుకునే పాత్రలను వారానికి ఒకసారి ఖాళీ చేసి ఆరబెట్టి మళ్ళీ నింపుకోవాలని పేర్కొన్నారు.పరిసర ప్రాంతాల్లో కొబ్బరి చిప్పలు, కొబ్బరి బోండాలు, టైర్లు, పూల కుండీలలో నీరు నిలవకుండా చూసుకోవడం వలన దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, బోదకాలు, మెదడువాపు ఇలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు.విద్యార్థులు వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండాలని, ఆహారం తీసుకునే ముందు చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని,గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలని,వేడిగా ఉన్న ఆహారాన్నే తినాలన్నారు.వ్యక్తిగపరిశ్రభతతోనే ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ హైమావతి,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి,ఎయన్ఎంలు సుజాత,రాధ,ఆశా కార్యకర్తలు సైదమ్మ,లక్షి ్మ, సునీత,లక్షీ ్మ,,స్టాఫ్ నర్స్ నాగలక్షి ్మ, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రావణమాసం పూజలు



*కోదాడ, జులై 25, ప్రభాతవార్త:*

శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో గల జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో గోవిందమాంబ, సరస్వతీ, శివ పార్వతి అమ్మవార్లకు చీర, సారె, ఒడి బియ్యం కార్యక్రమాలను మహిళా భక్తుల ఆధ్వర్యంలో కనుల పండువగ నిర్వహించారు. అమ్మవార్లను తీరొక్క పూలతో అందంగా అలంకరించి భక్తులు పల్లకి సేవను అత్యంత వైభవోపేతంగా జరిపారు. అమ్మవార్ల కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జూకురి అంజయ్య, హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, రామిశెట్టి కృష్ణవేణి, రావూరి భవాని,విజయ, మాధవి, శిరీష, ఉదయలక్షి ్మ, సుభాషిని, శారద,శ్రీదేవి,రంగమ్మ,పద్మా, లక్షి ్మ, కృష్ణమూర్తి, బ్యాటరీ చారి, పుల్లారావు, బి ఎల్ ఎన్ రెడ్డి, మట్టయ్య, ఆలయ అర్చకులు వెంకటకృష్ణ, విశాల్, మిశ్రా, రమేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*అనంతగిరి జులై 25 ప్రభాత వార్త:*

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయా లని తహసిల్దార్ హిమబిందు,ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్ పేర్కొన్నారు.శుక్రవారం ఆరో గ్య కేంద్రంలో మొక్కలు నాటారు మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమ వుతుందని, మొక్కలు నాటి సంరక్షి ంచాలని సూచించారు.ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా మొక్కలునాటి పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. ప్రకృతి తల్లిలాంటిదని,ప్రకృతి ప్రాణా దారం అయిన చెట్లు ప్రాణికోటికి ప్రాణాదారం అని పేర్కొన్నారు.మొక్కల యొక్క విశిష్టతను క్షుణ్ణంగా తెలియజేశారు.పర్యావరణం పరంగా గతంలో జరిగిన నష్టాలను పూరించే దిశగా ఈ తరం యువత సమాజాన్ని పునర్నిర్మించాలని పిలుపునిచ్చారు.కరోనా లాంటి విపత్కర పరిస్థితి లో కృత్రిమ ఆక్సిజన్ను వేలాది రూపాయలు చెల్లించి ఎన్నో అవస్థలు పడిన పరిస్థితులను గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ పాండురంగన్న, ఏపీఓ వెంకన్న,డాక్టర్ పుష్పలత, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, హెచ్ ఓ ఉపేందర్,టి ఏ లు శ్రీలక్షి ్మ,సుజాత,కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొండపల్లి వాసు,వేనేపల్లి




## శ్రావణ మాస వేడుకలు ప్రారంభం

*నడిగూడెం, జూలై 25, ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శ్రావణ మాస వేడుకలు శుక్రవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం రోజు శ్రావణమాసం ప్రారంభం కావడంతో మహిళలు భక్తిశ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. వేకువజామున తలంటు స్థానాలను ఆచరించి ప్రత్యేక పూజలు చేపట్టారు. లక్షీ ్మదేవిని పూజించారు. అభిషేకాలు నిర్వహించారు. సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు, సౌభాగ్యంగా ఉండాలని లక్షీ ్మదేవిని వేడుకున్నారు. ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టారు. ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజలు చేపట్టారు. మహిళలు ఉపవాస దీక్షలను ఆచరించారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, జూలై 25, ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో జూనియర్ లెక్చరర్ జువాలజీ పోస్టు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి తెలిపారు. అతిథి లెక్చరర్ గా పని చేసేందుకు అర్హులైన మహిళలు ఈనెల 28 మధ్యాహ్నం 1:00 వరకు దరఖాస్తులను తీసుకొని నేరుగా కళాశాలలో నిర్వహించే డెమోకు హాజరుకావాలని తెలిపారు. ఎమ్మెస్సీ లో సంబంధిత సబ్జెక్టు కలిగి ఉండి బీఈడీ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు అన్నారు. వివరాలకు మొబైల్ నెంబర్ 9704550274 కు సంప్రదించాలన్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు

*నడిగూడెం, జూలై 25, ప్రభాతవార్త:*

ఈనెల 26న నడిగూడెం మండల కేంద్రంలో ( శ్రీకొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్ హాల్ )లో నడిగూడెం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నందున జయప్రదం చేయాలని సిపిఎం కార్యకర్తలకు, సానుభూతిపరులకు వివిధ ప్రజా సంఘాల నాయకులకు సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ రాజకీయ పరిస్థితులు రాష్ట్ర రాజకీయ పరిస్థితులు కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏ విధంగా చైతన్య పరచాలో ఈ రాజకీయ శిక్షణ తరగతులలో వివరంగా వివరించనున్నట్టు ఆయన తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులు నేడు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ శిక్షణా తరగతులకు కామ్రేడ్ మల్లు లక్షి ్మ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కామ్రేడ్ మల్లు నాగిరెడ్డి జిల్లా కార్యదర్శి,కామ్రేడ్ నెమ్మది వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు,కామ్రేడ్ కొలిశెట్టి యాదగిరి రావు రాష్ట్ర కమిటీ సభ్యులు,కామ్రేడ్ ములకలపల్లి రాములు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాజరవుతున్నందున మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు గ్రామాల్లో ఉన్న పార్టీ సభ్య లు, ప్రజా సంఘాల బాధ్యులు హాజరవుతారని అన్నారు.

## ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని వినతి

*నడిగూడెం, జూలై 25, ప్రభాతవార్త:*

ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చే ఆసరా పెన్షన్లు వితంతు వృద్ధాప్య వికలాంగుల చేయూత గీత కార్మిక పెన్షన్ల కోసం గత మూడు నాలుగు సంవత్సరాల నుండి లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నందున వెంటనే మంజూరు చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నడిగూడెం ఎమ్మార్వో వి. సరిత కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.అనంతరం డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ మాట్లాడుతూ తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వికలాంగుల పెన్షన్ 6000 వేల రూపాయలు చేయూత పెన్షన్లు 4000వేలు పెంచుతామని హామీ ఇచ్చి 19నెలలు గడిచిన పెన్షన్లు ఇంతవరకు మంజూరు చేయలేద న్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి గత నాలుగు సంవత్సరాలు నుండి నూతన పెన్షన్లు మంజూరు చేయనందున ఇప్పుడైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం వితంతు, వికలాంగులు, వృద్ధాప్య, గీత కార్మిక,ఒంటరి మహిళలు, బోదకాలు, కిడ్నీ బాధితులు తదితర పెన్షన్లు వెంటనే మంజూరు చేసి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. నిరుపేద లబ్ధిదారులు గత నాలుగు సంవత్సరాల నుండి గవర్నమెంట్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నందున ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ మంజూరు చేయాలి లేని ప్రేక్షంలో డివైఎఫ్ఐఅన్ని ప్రజాసంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల

# రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి

వలిగొండ జులై 25 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతిగా పాలన సాగిస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పొద్దుటూరు, ఏదులగూడెం, మాందాపురం, మాతాళ ప్లగూడెం, అక్కంపల్లి, దాసి రెడ్డిగూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండు కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించే తలపెట్టిన గోదాముల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ సాగునీటి కాలువలకు రైతాంగ అభివృద్ధికి అనేక వనరులను వెచ్చించి తోడ్పాటున అందిస్తుందని అన్నారు. ఒక్క వలిగొండ మండలానికి సాగునీటి కోసం 500 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేసి అన్ని మౌలిక వసతులను అన్ని విధాలుగా



అభివృద్ధి పరుస్తానని అన్నారు. కేవలం రెండు సంవత్సరాల లోపే ఇన్ని నిధులు అంజూరి చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కిష్టయ్య, డిసిసి ఉపాధ్యక్షులు వాటి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ సందీప్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి వెంకటలక్ష్మి ౹, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, రైతులు, హమాలీలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుందాం

బీబీనగర్, జూలై 25 (ప్రభాతవార్త):



తెలంగాణకు జలగండంగా మారే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్వీ భువనగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎం.డి మున్నా తెలిపారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం రాష్ట్ర సదస్సు నేడు ఉప్పల్ నియోజకవర్గం లోని మల్లాపూర్ వివిఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. శనివారం ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. బనక చర్ల ప్రాజెక్టు ద్వారా గోదావరిలోని తెలంగాణ వాటాను దోచుకోవడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం పని చేస్తుందని దుయ్యబట్టారు. ఇది తెలంగాణ ప్రజల ఆహారం లాక్కోవడమే అని విమర్శించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి ,జులై 26 (ప్రభాతవార్త)

: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వైద్యశాఖ అధికారులు ఫీవర్ సర్వే చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ) సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాదు నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజన లతో కలిసి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలను అందుకు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా వైద్యశాఖ, పంచాయతీ శాఖ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో క్షేత్రస్థాయిలో మారుమూల గ్రామాలలో పర్యటించాలన్నారు. వైద్య అధికారులు ఫీవర్ సర్వే చేపట్టాలని గ్రామపంచాయతీ అధికారులు శానిటేషన్ పై నిరంతరం దృష్టి పెడుతూ పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. డ్రైనేజీలు శుభ్రపరచాలని, ఖాళీ ప్రదేశాలలో నిలువ ఉన్న నీటిని తక్షణం తొలగించాలని, వీలు కాని ప్రదేశాలలో మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. జ్వరాలు రాకుండా దోమ లార్వా పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వర్షపు నీరుకాని, గ్రామపంచాయతీ సరఫరా చేసిన నీరు కానీ నిలువ ఉంచరాదని, నీరునిలువ చేసుకున్న వాటిపై మూతలు పెట్టి భద్రపరుచుకోవాలన్నారు. డ్రై డే చేపట్టి, కొబ్బరి బోండాలు, పాడైన కూలర్లు,



పాత టైర్లు తొలగింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అపరిశుభ్రత ఉన్నచోట శుభ్రపరుస్తూ బ్లీచింగ్ చల్లించాలని దోమలు ఉన్నచోట ఫాగింగ్ చేపట్టాలన్నారు. మురుగు కాలువలలో దోమలు పెరగకుండా స్ప్రే చేయించాలన్నారు. త్రాగునీటి సరఫరా లో పైపులైన్ల లీకేజీ గుర్తించాలని మరమ్మతులు ఉంటే తక్షణం చేపట్టాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరచి త్రాగునీటిని క్లోరినేషన్ చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. వనుల వివరాలను ప్రతిరోజు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీ అధికారులు వర్షాలు కురుస్తున్నందున విష పురుగులు సంచరించకుండా చెత్త చెదారం తొలగింపు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జెడ్పి. సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ



అడ్డగూడూరు, జూలై 25 (ప్రభాతవార్త):

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు అన్నారు. శుక్రవారం కేంద్రంలో ఎమ్మార్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం మన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ విమల, వైస్ చైర్మన్ నర్సి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్రయ్య, నాయకులు జోజీ, చిరంజీవి, సత్యనారాయణ, సైదులు, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

: ఆత్మకూరు(ఎం), జూలై 25 (ప్రభాతవార్త

: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుదాం అని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్ ఆర్ వెంకట నాగ సంతోష్ అన్నారు. మండల కేంద్రంలోని మాణిక్య నిలయ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆవరణలో మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ఏజెన్సీ ఆవరణలో మొక్కలను నాటాలన్నారు. వంట గ్యాస్ భద్రత నియమాలపై సూచికలను సూచించారు. స్వచ్ఛ మైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ప్రతి ఏజెన్సీలలో భద్రత నియమాలు ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ ప్రతి కంఠం దుష్యంత్ రాజు, పూర్ణచందర్ రాజు, మేనేజర్ మురళి, దివ్య, నాగరాజు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి

భువనగిరి రూరల్ జూలై 25 (ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని 3, 4, 15, 16వ వార్డులలో మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో ఇంటింటికి పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం అయ్యి తమ తమ ఇండ్ల వద్ద మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు అధికారి, మెప్మా మహిళలు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

మిర్యాలగూడ. జూలై 25 (ప్రభాతవార్త

ఈ నెల 21 రాత్రి 10 గంటల సమయంలో మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడ్ గ్రామానికి చెందిన పొట్టేపాక శైలజ(35)అనే మహిళ తన కుటుంబ సభ్యులతో పాటు భోజనం చేసి ఇంట్లో నిద్ర పోయింది. తదుపరి ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్లి పోయింది. నాలుగు రోజులు గా బంధువులను విచారించినా జాడ దొరకలేదని, ఆచూకీ తెలిసిన వారు మిర్యాలగూడ రూరల్ పోలీసులకు 8712670189 8712671515 సమాచారం ఇవ్వాలని కోరారు. కుమారుడు పొట్టేపాక వేణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి రూరల్ జూలై 25 (ప్రభాతవార్త :

విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధన కోసం పెన్షనర్లందరూ మానవహారం లో పాల్గొని కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా టాప్రా అధ్యక్షులు పోలి శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం, సవరించిన పెన్షన్ నిబంధనలను విరమించుకోవాలని శుక్రవారం దేశ వ్యాప్తంగా చేపట్టిన మానవహారం లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెన్షనర్లు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 8వ సి పి సిని ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేయాలని, పాత విశ్రాంత ఉద్యోగులకు ఫే కమీషన్ రాకుండా తీసుకొచ్చిన జీవో ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మానవహారం కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా టాప్రా కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, నాయకులు దెయ్యాల బాల్ నర్సయ్య, పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

అడ్డగూడూరు, జూలై 25 (ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్గపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆసంఘం మండల అధ్యక్షులు లింగల రామస్వామిగౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో సుమారు 20లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి కలదని. కల్లుగీత సొసైటీలకు 10ఎకరాల భూమిని కేటాయించి తాటి, ఈత చెట్లను పెంపునకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్యాంకుబండ్ పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సైదులు గౌడ్, గడ్డం సోమయ్య గౌడ్, లాలయ్య గౌడ్, ఆకుల సత్తయ్య గౌడ్, యాదగిరి గౌడ్, సైదులు గౌడ్, నాగరాజు గౌడ్ వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

# అధికారులు బిఆర్ఎస్ ఫ్లెక్సీలు తొలగించడం సరికాదు

## మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం



*గట్టుప్పల్,25జూలై,ప్రభాతవార్త:*
మండల అధికారులు బిఆర్ఎస్ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలను ఎన్నికల కోడ్ నిబంధనలు లేకున్నా సిబ్బందిని పంపించి తొలగించడం సరికాదని మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు.గట్టుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా పని చేస్తున్నారని,ప్రశాంతంగాఉన్న ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు విద్వేషాలు రెచ్చగొడుతున్నారని అన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. మరుసటిరోజే కాంగ్రెస్పార్టీ నాయకులు ఆ పార్టీనేతలకు సంబంధించిన ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు.గట్టుప్పల్ పద్మశాలి వైకుంఠధామం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆ సంఘం నాయకులు మాజీ ప్రజాపతినిధిగా ఆహ్వానిస్తేనే పాల్గొన్నానని అన్నారు.,కాంగ్రెస్ నాయకులు అధికారులతో శిలాఫలకాన్ని తీయించడం విద్వేష రాజకీయాలకు తావిస్తున్నాయన్నారు.ప్రభుత్వ అధికారులు,పార్టీ నాయకులు అభివృద్ధికొరకు పాటుపడాలని అన్నారు.అన్ని మండలాల్లో ఇదే తీరు ప్రదర్శించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చండూరు మాజీ వైస్ ఎంపిపి అవ్వారి శ్రీనివాస్,తేరట్పల్లి మాజీ ఎంపిటిసి గొరిగె సత్తయ్య,బండారు చంద్రయ్య,చిలుకూరి అంజయ్య,పున్న కిశోర్,కర్నాటి వెంకటేశం,నేలంటి వెంకటేశం,నారని జగన్,బావాండ్ల శ్రీనివాస్,కర్నాటి అబ్బయ్య,చెరుపల్లి నాగేష్,పున్న ఆనంద్,దుబ్బాక మల్లేశం,గుర్రం యాదయ్య,తిగుళ్ల ఈశ్వరప్ప,చిలువేరు అయోధ్య,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి



*చండూరు,25జూలై,ప్రభాతవార్త:*
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, చండూరు మండల ఎన్నికల ప్రభారి పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల కార్యశాలను నిర్వహించారు.మండలపార్టీ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడానికి నాయకులు సిద్ధంకావాలని,అన్ని స్థానాలలో పోటీచేసి,గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్పార్టీ పూర్తిగా విఫలమైందని,ప్రజలు బిజెపిని ప్రత్యామ్నాయంగా చూస్తున్నారని,గ్రామాలలో కేంద్రంనుండి వస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు.అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రావడం లేదని,మహిళలు,వృద్ధులకు కాంగ్రెస్ చేసిన మోసాలను తెలియజేసి,స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు పాల్వాయి సత్యనారాయణరెడ్డి,రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం,బొబ్బల మురళీమనోహర్రెడ్డి, కొండారెడ్డి వెంకట్రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్,జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న,నకిరేకంటి లింగస్వామిగౌడ్,భూతరాజు శ్రీహరి,పిన్నింటి నరేందర్రెడ్డి,కళ్లెం సురేందర్రెడ్డి,అన్నెపర్తి యాదగిరి,బోడ ఆంజనేయులు,మాధగోని నాగార్జున,మాధగోని వెంకన్న,వరికుప్పల గిరి,ఏనుగు వెంకట్రెడ్డి,ప్రధాన కార్యదర్శులు పద్మనబోయిన శ్రీను,ఆవుల అశోక్,సోమ శంకర్,భూతరాజు స్వామి,దాసరి శంకర్,ఇరిగి శివ,బరిగల లింగస్వామి,జెట్టి యాదయ్య,నలపరాజు యాదగిరి,గుండెల యాదగిరి,మర్ల రమేష్,పోలె సురేష్,పల్లపు స్వామి,శిలువేరు శంకరయ్య,నలపరాజు సత్తయ్య,కొండమీది లవకుమార్, శ్రీపాల్రెడ్డి,బండమీది వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలి అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి



*నాంపల్లి,25జూలై,ప్రభాతవార్త:*
నాంపల్లి మండలంలో ఇటీవల అక్రమ డిప్యూటేషన్లు జరిగాయని,మండల పరిధిలోని నర్సింహులుగూడెం ప్రాథమికపాఠశాలలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయురాలిని మునుగోడు మండలంలోని పులిపలుపులకు అక్రమంగా డిప్యూటేషన్ వేశారని,వెంటనే రద్దు చేసి,తిరిగి వెనకకు పంపి మండలాభివృద్ధికి కృషి చేయాలని టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల అధ్యక్షుడు జింకల సత్యనారాయణ ఎంఈవో మల్లిఖార్జునరావును కోరారు.శుక్రవారం ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జివోకు వ్యతిరేకంగా ఎంఈవో అక్రమంగా వేరే మండలాలకు డిప్యూటేషన్ వేశారని అన్నారు.వాస్తవంగా విద్యార్థులు తక్కువగా ఉండి,ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న సందర్భంలో మొదట కాంప్లెక్స్ పరిధిలో,ఆ తరువాత మండల పరిధిలో ఉపాధ్యాయులను అడ్జస్ట్ చేయాల్సిన నిబంధనలు ఉండగా,వాటిని తుంగలో తొక్కి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎలాంటి ఆర్డర్లేకుండా విద్యార్థులు ఉన్న నర్సింహులుగూడెం పాఠశాల నుండి అక్రమంగా మునుగోడు మండలంలోని పులిపలుపులకు డిప్యూటేషన్ వేయడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు.పాఠశాలలో ఉపాధ్యాయుల నిష్పత్తికి సరిపడా ఉన్నాగానీ మండల పరిధిదాటి డిప్యూటేషన్ వేయడం శోచనీయమన్నారు.సదరు ఉపాధ్యాయురాలి వేతన బిల్లులు నిలుపుదల చేయాలని నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అజయ్కు వినతిప్రతం అందించారు.ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి,కోశాధికారి శ్రవణ్కుమార్,మండల నాయకులు దీవంత్, సంపత్, లక్ష్మణ్,శ్రీహరి,సైదులు,వేలాద్రి,వేణుకుమార్,తబస్సుమ్,వసిమున్నిసా,శిరీష,ఉజ్వల,రాణి, తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన ఘనత సాధించిన మంథని వాసి

*మంథని ప్రభాతవార్త*
మంథని పట్టణానికి చెందిన నరెడ్ల కృష్ణ చైతన్య అరుదైన ఘనత సాధించారు. యూనివర్సిటీ ఆఫ్ పీపుల్, కాలిఫోర్నియాలోని పసాదేనాలోని విశ్వవిద్యాలయం నుండి అడ్వాన్స్ టీచింగ్ అండ్ లెర్నింగ్ లో మాస్టర్ పూర్తి చేయడానికి ఇంటర్నేషనల్ బాకలారియేట్ నుండి స్కాలర్షిప్ పొందిన రెండు తెలుగు రాష్ట్రాలలోని మొట్టమొదటి వ్యక్తిగా ఆమె గుర్తింపు పొందారు.






## అవార్డుల సెలక్షన్ కొరకు సమావేశం



*చండూరు,25జూలై,ప్రభాతవార్త:*
చండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పోర్టల్ ద్వారా అవార్డుల సెలక్షన్ కొరకు శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యాదగిరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగమల్లేశ్వర్రావు,నల్లగొండ డిఎల్పీవో వెంకటేశ్వర్లు,మండల పంచాయతీ జై మాధవరెడ్డి, మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## పోషణ్ అభియాన్



*చండూరు,25జూలై,ప్రభాతవార్త:*
చండూరు మున్సిపాలిటీలో గల అంగన్వాడీ కేంద్రాలు 1,2,6లో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలలో నిర్వహించే పోషణమాసం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించి,పోషకాహారాన్ని పిల్లలకు అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, కేదారి,జగదీశ్వరి,ఆయాలు సరస్వతి,సంధ్య,మనీషా, పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాలకు వేలంపాట

*నాంపల్లి,25జూలై,ప్రభాతవార్త:*
జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్,ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో నాంపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ నందు ఎక్సైజ్ కేసులో సీజ్ చేయబడిన టూవీలర్,ఫోర్ వీలర్ వాహనాలకు వేలంపాట ఈ నెల 29న నిర్వహించబడుతుందని,ఆసక్తిగలవారు వేలంపాటకు హాజరై పేరు నమోదు చేసుకోవాలని ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎండి అజామ్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అసంపూర్ణంగా ఉన్న పాఠశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి

*గట్టుప్పల్,25జూలై,ప్రభాతవార్త:*
గట్టుప్పల్ మండల కేంద్రలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు.డివైఎఫ్ఐ మండ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పరిశీలించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 5 సంవత్సరాల క్రితం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో శంకుస్థాపన చేశారని,ఆ తరువాత నిర్మాణం గాలికి వదిలేశారని అన్నారు.మండల కేంద్రంలోనే ప్రాథమిక పాఠశాల భవనం లేకపోడం,అసంపూర్ణంగా వదిలేయడం పాలకుల నిర్లక్ష్యం వెల్లడవుతుందనివిమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే విద్యావ్యవస్థపై సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ కీలక సమస్యపై స్పందించకపోవడం పేద విద్యార్థులపట్ల నిర్లక్ష్య ధోరణికి అద్దంపడుతుందని,ఇది విడనాడాలన్నారు.తక్షణమే అధికారులు స్పందించి నిర్మాణపనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో డివైఎఫ్ఐ నిరంతర పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు టేకుమట్ల కృష్ణ,ఉపాధ్యక్షుడు మలిగె శివ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్ పాల్గొన్నారు.

## శాకంబరీ దేవి దర్శనమిచ్చిన అమ్మవారు

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు**



**చిట్యాల, జులై 25, ప్రభాతవార్త** శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా స్థానిక కనకదుర్గ దేవాలయంలో శాకంబరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యతంలో శ్రావణమాసపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పందిరి శ్రీనివాసులు, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఎద్దులపురి కృష్ణ, బెల్లి సత్తయ్య,వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, తేరటుపల్లి హనుమంతు, బొబ్బల పాండు రెడ్డి, పందిరి రమేష్ బెల్లి సత్తయ్య, సిల్వేరు శేఖర్, కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, పుల్లెంల కోటయ్య, పంతంగి వెంకన్న, పాటి దివాకర్ రెడ్డి, జిగిని భిక్షం రెడ్డి, గురిజ జంగయ్య, దేశపాక రాజేష్, పాల శివ, కుక్కల మోహన్, దేవాలయ డైరెక్టర్లు గంజి వెంకటేశం, జిట్టా సాయిలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగయ్య తదితరులు ఉన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల, జులై 25, ప్రభాతవార్త** చిట్యాల మున్సిపాలిటీలోని రెండోవార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు కోనేటి ఎల్లయ్య లతో పాటు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వేముల వీరేశం పార్టీవే కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మాజీ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, ఇబ్రహీం లు ఉన్నారు. పార్టీలో చేరిన వారిలో ఇరిగదిన్న గణేష్, ఎండి గౌస్, మాధగోని నాగరాజు, కాటి సీను, ఉండ్రాతి ఎల్లయ్య, కోనేటి ముత్తయ్య, కోనేరు యాదయ్య, కోనేటి శ్రీను, హనుమంతు, కృష్ణ, నరసింహ, ఉపేందర్, రావుల శివ, జడల మహేష్, సుంచు అజయ్, లతీఫ్, మీసాల అశోక్, రాజేష్, సొల్లేటి రవీంద్ర, మేడి నరసింహ, రాంబాబు, దండుగుల రాజు తదితరులు ఉన్నారు.

## రైతులకు దరి చేరని పీఎం కిసాన్

**అలుగు బెల్లి మహేందర్ రెడ్డి...!!**



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 25** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి క్షేత్రస్థాయిలో అమలు లోపాల వల్ల రైతులకు సరియైన న్యాయం జరగటం లేదని పత్రికా సమావేశంలో తెలియజేసిన టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్ రెడ్డి,కేంద్ర ప్రభుత్వందేశంలో ఉన్న, రైతులందరికీ భూకమతం విస్తీర్ణంతో సంబంధం లేకుండా కుటుంబానికి ఒకరికి వ్యవసాయ అవసరాల నిమిత్తం ఏడాదికి 6000 రూపాయలని మూడు విడతల్లో ఈ పథకం ద్వారా ఇవ్వడం జరుగుతున్న క్షేత్రస్థాయిలో రైతులందరికీ అందడం లేదు,వారసత్వంగా యాజమాన్య హక్కులు బదిలీ అయి కొత్త పట్టాదార్ పాసు పుస్తకాలు వచ్చిన వారెవరికి ఈ సాయం అందట్లేదు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల్ని రైతులు సంప్రదిస్తే పీఎం కిసాన్ సమ్మాన్ వెబ్ సైట్లు కటాఫ్ డేట్ 2019 ఫిబ్రవరి కాబట్టి కొత్తవారికి అందడం లేదని సమాధానం ఇస్తున్నారు, రాష్ట్రంలో పీఎం కిసాన్ సాయం అందే రైతుల సంఖ్య ఏటేటా తగ్గుతూ వస్తుంది. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేసే ఫ్రైతు విశిష్ట గుర్తింపు కార్డుల వలన ఇంకారైతుల సంఖ్య తగ్గేప్రమాదం ఉంది,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రతి రైతుకు అందే విధంగా చర్యలు తీసుకోవాలి,అదేవిధంగా ఎరువులు పురుగుల మందుల సాగు ఖర్చు అధికం అయినందున ఫిపిఎం కిసాన్ సమ్మాన్ నిధిని,కూడా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

**కట్టంగూర్, జూలై 25, ప్రభాతవార్త,**



స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి నకిరేకంటే మొగులయ్య, మండలం ఎన్నికల ప్రభారి రూపాని లింగస్వామి లు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని బియన్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించాలని, ప్రతి బిజెపి కార్యకర్త వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు కంకణ బద్ధులై ఉండాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, జిల్లా నాయ కులు పులకరం శంకర్, పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, కోమటి భాస్కర్, ముదుసు బిక్షపతి, పాదూరి వెంకటరెడ్డి, ఒరుగంటి హరిబాబు, గున్నాల నాగరాజు, బత్తిని నాగరాజు, బసోజు వినోద్, ఐతగోని శివగౌడ్ పాల్గొన్నారు.

## కాళికామాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ప్రభాతవార్త నకిరేకల్ జూలై 25**



ఈరోజు మొదటి శుక్రవారం కాళికామాత దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు, భజనలు ప్రత్యేక అలంకరణ భక్తులు భజన బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించినారు, ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కలు చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాళికామాత దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మ దేవరా రవిశంకర్, ధర్మపత్ని గాయత్రి, భక్త బృందం సభ్యులు, పూజారి చారి ఈ కార్యక్రమంలోభక్తులు పాల్గొనిమొక్కులుచెల్లించుకున్నారు.

## గంజాయిపై యువత అప్రమత్తంగా ఉండాలి

**కట్టంగూర్, జూలై 25, ప్రభాతవార్త,**



గంజాయి డ్రగ్స్ వద్దు ఆరోగ్యం వద్దు నినాదంతో డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కట్టంగూరు మండలంలోని హైస్కూలు, పట్టణ కేంద్రంలో జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారథి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ గంజాయి, బెట్టింగ్ యాప్ లకు వ్యసనాలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. గంజాయి మత్తులకు యువత దూరంగా ఉండి దేశ భవిష్యత్తును కాపాడాలని గంజాయి తీసుకుంటే ఆ మత్తులో విచక్షణ కోల్పోయి తన సొంత వాళ్ళ మీద కూడా హత్యలు, అత్యాచారాలు చేస్తూ వారి భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ శ్రీకర్, గుండు నరేష్, కట్ల లింగస్వామి, మహేష్, వంగూరు చంద్రశేఖర్, ప్రజాసంఘాల బాధ్యులు సిఐటియు మండల కన్వీనర్ సులోచన, ఆరోగ్య మిత్ర బూరుగు శీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జోల ఆంజనేయులు, సింగర్ గోపి పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ పుస్తకాల అందజేత

**చిట్యాల, జులై 25, ప్రభాతవార్త**



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తన సర్వీసు కాలంలో సర్వీసు పుస్తకం అత్యంత ప్రాముఖ్యమని మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ అన్నారు. డీఎస్సీ 2024 ద్వారా చిట్యాల మండలంలో నియామకం కాబడిన 14 మంది ఉపాధ్యాయులకు తెలంగాణ పి.ఆర్.టి.యు మండల శాఖ ఆధ్వర్యంలో సర్వీస్ బుక్ లను అందజేశారు. సంఘం అధ్యక్షుడు కంచర కుంట్ల సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల వట్టిమర్తి ప్రధానోపాధ్యాయురాలు జానకి లు బహుకరించిన సర్వీస్ పుస్తకాలను మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి మాధవిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి సత్తయ్య, సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాదం బిక్షపతి, జిల్లా కార్యదర్శులు రేబల్లె శరత్, గోలి స్లీవమ్మ, మిద్దెల శ్రీధర్, మండల కార్యవర్గ సభ్యులు నేలపట్ల సైదులు, బండ విజయకుమార్, ఉంగరాల కిరణ్ కుమార్, గరిసె అంజయ్య, చేపూరి దయాకర్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేత



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 25** ప్రజా పాలనలో భాగంగా చెరువుగట్టు గ్రామంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం నార్కెట్ ల్లి పట్టణంలోని శబరి గార్డెన్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు గ్రామ మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేష్,పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి,రేగట్టే నర్సింహా రెడ్డి,రేషన్ డీలర్ కొండేటి నాగలక్ష్మివేణు, చాపల భూపాల్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు కూకుట్ల శ్రీకాంత్,కొమ్ము మహేష్,కమ్మంపాటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పొందిన లబ్ధిదారులు చాపల లక్ష్మమ్మ రూ.20500/-,కడగంచి శంకరయ్య రూ.17500/-,బండారి సైదులు రూ.27000/- ,బాలం అండాలు రూ.13000/-ల చెక్కులను అందజేశారు.




# భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**విద్యార్థినిలు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి ..**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, జూలై 25 :** భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం లోని మహిళ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. విచక్షణా రహితంగా చెట్లను నరికి వేయడం, అడవుల నిర్మూలన, తదితర కారణాలవల్ల కాలుష్యం పెరిగిపోయి మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ,ఇది భావి తరాలకు దుష్పరిణామాలనిస్తాయని అన్నారు. అందువల్ల భావి పౌరులైన విద్యార్థులు స్థలాలు ఉన్న ప్రతి చోట మొక్కలు నాటడమే కాకుండా, వాటికి క్రమం తప్పకుండా నీళ్లు పోస్తూ కాపాడాలన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని ,పరిస్థితులకు తగ్గట్టుగా స్పందించాలని, మహిళ దృఢంగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించాలని, ఇందుకు చదువు ఒకటే మార్గం అని అన్నారు. నల్గొండ మహిళా డిగ్రీ కళాశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గత మార్చిలో డిజిటల్ తరగతులను ప్రారంభించడం జరిగిందని, బయోటెక్నాలజీ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతున్నదని తెలిపారు. కనగల్, తిప్పర్తి లలో జూనియర్ కళాశాలలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాల స్థాయిలో మధ్యలో కళాశాల మాని వేసే వారినే కాకుండా ఇతరులు కూడా నేరుగా రామగిరి డిగ్రీ కళాశాలలో చేరవచ్చని వెల్ల డించారు . కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కళాశాల గ్రంథ పాలకులు డాక్టర్ సుంకరి రాజారామ్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి

**పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి**

**విదేశీ చట్టాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి**

**నిందితులకు శిక్ష పడే విధంగా పని చేయాలి..**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 25 :** జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధ వంతమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయం పోలీసు అధికారులతో నిర్వహించిన నెల వారి నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల నియంత్రించ డానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు, కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను జిల్లా అదికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగి పోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసిటీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ




పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉంటూ, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పంతో పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ సీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. జిల్లాలో దొంగతనాలు నివారణకు రాత్రి, పగలు పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రౌడీ షీట్స్, సస్పెక్ట్స్, పాత నేరస్థుల పై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల ఆన్ లైన్ బెట్టింగ్, లోన్ యాప్ ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు . జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు అక్రమ గంజాయి, జూదం, పీడీఎస్ బియ్యం, అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ లు నర్సింగరావు, శివ నాయుడు గార్లచే ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కేసులలో చట్ట ప్రకారం నిందితులను సెర్చ్ చేసే విధానం, స్వాధీన పరుచుకున్న గంజాయిని సీజ్ చేయు సమయంలో సంబంధిత అధికారులు, పంచుల సమక్షం లో చేయవలసిన విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దర్యాప్తు అనంతరం చట్ట ప్రకారం నిందితులకు కోర్టులో శిక్ష ఎలా పడాలనే తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. సమావేశంలో ఏఎస్పీ మోనిక ఐపీఎస్ ,అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి, శివ రాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి డిఎస్పీ రవి, సీఐలు, యస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలోని రైతులకు ఎరువులను విక్రయించాలి

**డిండి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ విద్యార్థుల వసతి గృహానికై స్థలాన్ని చూడాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**డిండి, జూలై, 25 ప్రభాతవార్త,** ఎరువుల కొరత లేకుండా ఎరువుల దుకాణందారులు జిల్లా రైతులకు మాత్రమే ఎరువులను అమ్మాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేసి ఎరువుల స్టాక్ ను, ఎరువుల రిజిస్టర్, ఈపాస్ మిషన్ ను పరిశీలించారు. డిండి ప్రాంతంలో వరి నాట్లు ఎప్పుడు మొదలవుతాయని? ఇప్పటివరకు ఎంత మేర ఎరువులు అమ్మారని? ప్రత్యేకించి శుక్రవారం నాటి అమ్మకాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక షాప్ లో ఉన్న స్టాకును, ఈపాస్ మిషన్ ద్వారా వచ్చిన రసీదును , ఏరుల వివరాలు పరిశీలించారు. డిండి ప్రాంతంలో వరి నాట్ల సమయంలో ఎక్కువ ఎరువుల అవసరమవుతాయని అంతేకాక వ్యవసాయ సాగు ముమ్మరం కానుందని అందువల్ల ఎరువుల దుకాణదారులు ముందుగా జిల్లా రైతులకే ఎరువులు అమ్మాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సెంటర్లో ఏర్పాటు చేసిన మిషనరీ తనిఖీ చేశారు. సీట్లు, అడ్మిషన్లు తదితర వివరాలను ప్రిన్సిపల్ రాధాకృష్ణ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్లకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ,అవసరమైతే ఆయా పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఐటిఐలో నిర్వహిస్తున్న బ్యాచ్ ల వివరాలను అని అడిగి తెలుసుకున్నారు. ఏ టి సి లో ప్రవేశం పొందే విద్యార్థులకు హాస్టల్ నిర్మాణానికి గాను బాలురు బాలికలకు వేరువేరుగా వసతి గృహాలు నిర్మించేందుకు 5 ఎకరాల స్థలాన్ని చూడాలని ఆమె రెవెన్యూ అధికారులను ఆదేశించారు. చుట్టుపక్కల ఉన్న భవనాలు, స్థలాల వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కట్టించడం వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ఆస్కారం ఉందని ప్రిన్సిపల్ తెలిపారు. దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ ఏ ఓ రెహన, ఏటీసీ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

# నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలి: సీఐటీయూ

*నల్లగొండ టౌన్ జులై 25, ప్రభాతవార్త:*




పెరుగుతున్న ధరలకు అనుగుణంగా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణ రంగానికి ఉపయోగపడే ముడి సరుకు ధరలు తగ్గించి నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం సిఐటియా జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున దొడ్డి కొమరయ్య భవనంలో తెలంగాణ బిల్డింగ్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ తాపీ మేస్త్రీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకురావడం వలన కార్పొరేట్ సంస్థలు నిర్మాణ రంగంలో ప్రవేశించి పెద్దపెద్ద మిషన్లతో నిర్మాణ నిర్మాణాలను చేపట్టడంతో ఉపాధి పోయే పరిస్థితి ఉన్నది. దానికి తోడు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్మికులకు రక్షణగా ఉన్న ఈ చట్టాలను మార్చాలని ఆలోచన వెనక్కు తీసుకోవాలి దానికి తోడు 1996 కేంద్ర చట్టాన్ని భవనిర్మాణ కార్మికులకు దేశవ్యాప్తంగా అమలు చేయడానికి అనేక పోరాటాలు చేసే సాధించుకున్న ఈ చట్టాన్ని దీన్ని తీసేయాలని ఆలోచన చేస్తున్నది దీనికి వ్యతిరేకంగా భవిష్యత్తులో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోరాటాలు చేయాలని విజ్ఞప్తి చేశారు ఆగస్టు 15వ తారీఖు నాడు జరిగే విస్తృత స్థాయి సమావేశంలో నల్గొండ పట్టణంలో ఉన్న తాపీ మేస్త్రీలు అడ్డమీది కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, నల్గొండ పట్టణంలో భవనం నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద భవిష్యత్తులో మనం తీసుకునే నిర్ణయాలు సంక్షేమ బోర్డు ద్వారా నిర్మాణ కార్మికులకు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవడానికి యూనియన్ పోరాటాలు నిర్వహిస్తుందని కార్మికులకు ఏ సమస్య వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది ఈ సమావేశంలో సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సలివోజ సైదాచారి, అద్దంకి నరసింహ, తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు సాగర్ల మల్లయ్య, పొన్నబోయిన లింగస్వామి, ఉంగరాల సైదులు, బొంగురోళ్ల అంజయ్య, ఎస్కే కమరుద్దీన్, ఐతరాజ రామచంద్రు, మల్లెపోయిన ఈశ్వర్, పెరమళ్ళ వెంకన్న, పెసరకాయల గోపాల్, రెడ్డి నాంపల్లి ముత్యాలు, గొల్లూరి పుల్లయ్య, శిరబోయిన ఎంకన్న, ఎలుక ప్రవీణ్ కుమార్ గొడగోటి జగన్, ఇత్తడి ఏసోబు, పాముగుండ్ల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నాగార్జునసాగర్ కు భారీగా నీటి చేరువ..

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 25*



నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది ప్రస్తుతం 578. 30 అడుగులకు చేరింది పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం.312 టీఎంసీలు కాగా ప్రస్తుతం.278.1082 టిఎంసిలకు చేరింది ప్రాజెక్టు ఇంట్లో 1.20.773 సెక్యులర్ వస్తుంది6598 సెక్యులర్ నీటిని మంచినీటి అవసరాల కొరకు విడుదల చేస్తున్నారు

# యాదగిరిగుట్ట శ్రీ స్వామివారి క్షేత్రంలో మొదలైన శ్రావణ సందడి

. యాదగిరిగుట్ట, జూలై 25 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రంలో శ్రావణ సందడి నెలకొంది. శ్రావణమాసం మొదటిరోజు శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పుణ్య దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో పాల్గొన్నారు. వ్రత పూజల్లో పాల్గొనే దంపతులకు 800 రూపాయల నుండి వెయ్యి రూపాయల టికెట్ ధర పెంచుతూ అమలులోకి తీసుకురాగా పూజల్లో పాల్గొన్న దంపతులకు కళ్యాణ శల్లా, కనుము, స్వామివారి విగ్రహం అందించి అర్చకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భక్తులు సంతోషం వ్యక్తం చేశారు పూజల్లో పాల్గొన్న తర్వాత తమ ఇంటికి వస్త్రాలు స్వామి వారి విగ్రహం తీసుకెళ్లడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అఖండ దీపారాధన మంటపం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రసాద విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు దాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను దేవస్థాన సిబ్బంది, ఎస్పీఎఫ్, హోంగార్డ్స్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి క్రౌడ్ మేనేజ్మెంట్ తో ప్రత్యేకంగా అవగాహన సమావేశం నిర్వహించారు. కొండ కింద దేవస్థాన ప్రధాన కూడళ్లలో ఐదుచోట్ల నూతనంగా నామకరణం చేసి ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, కమిషనర్ వెంకట్రావు డీఈవో దోర్బల భాస్కర శర్మ, ఏఈవోలు, ఆర్. ఐ. శేషగిరిరావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. ఆండాళ్ అమ్మవారి ఊంజలి సేవ ఉత్సవం :..... యాదగిరి గుట్ట శ్రీ స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఈవో కమిషనర్ వెంకట్రావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ తిరు వీధిలో ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి వివిధ కైంకార్యాల ద్వారా 18, 03,8 82 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు చెప్పారు.






# న్యాయస్థానాలలో సిబ్బంది సమస్యను పరిష్కరిస్తా

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మిశారద

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన న్యాయస్థానాలలో సిబ్బంది కొరత సమస్యను నూతన సిబ్బంది నియామకం చేయడం ద్వారా పరిష్కరిస్తానని సూర్యా పేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మిశారద అన్నారు. శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి

సారిగా హుజూర్‌నగర్ న్యాయస్థానాలకు వచ్చిన సందర్భంగా ఆమెకు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి అనంతరంమహిళ న్యాయమూర్తులు పూలమాలలు, బొకేలు అందించి సన్మానించడం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన హుజూ ర్‌నగర్ అదనపు న్యాయస్థానాలలో సిబ్బంది కొరతతోపాటు మౌలిక వసతుల కల్పనకు హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తానని అన్నారు. గతంలో హుజూర్‌నగర్‌కు ఒకే న్యాయస్థానం ఉండగా ప్రస్తుతం 6 న్యాయస్థానాలు మంజూరై ఏర్పాటుకు కృషి చేసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సా ముల రాంరెడ్డి కృషిని అభినందించారు. న్యాయవాదులు, న్యాయ మూర్తులు కేవలం తమ బాధ్యతలకే పరిమితం కాకుండా కోర్టు ప్రాంగణంలో క్రీడాస్థలిని ఏర్పాటు చేసుకొని ఆటలతో మానసిక, శారీరక ఉల్లాసాన్ని పొందాలని న్యాయమూర్తిగా గతంలో ఉమ్మడి రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో పనిచేసిన తనకు వృత్తిపరంగా ఎంతో సంతృప్తి ఉందని అన్నారు. అనంతరం ఆమె ఫణిగిరి గట్టు వద్ద న్యాయ స్థానాలకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణచౌహాన్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషా సరీనా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చెనగాని యాదగిరి, జక్కుల నాగేశ్వరరావు, నారపురాజు శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, ఎస్. రవికుమార్, అదనపు పిపి బొబ్బా కోటిరెడ్డి, ఏజిపిలు రే ణుకాదేవి, సురేష్‌కుమార్, వి జి కె. వ మూ ర్తి, సై దా వ ను సేన్, చ ల్లా కృష్ణయ్య, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమం



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 25 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణ మున్సిపాల్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వందరోజుల అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1వ వార్డు దద్దనాల చెరువు కాలనీ సమీపంలో గల ఎన్ఎస్‌పి కెనాల్ ద్వారా వచ్చే పంట కాలువలో ఉన్న పూడిక, కంపచెట్లు తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీ షనర్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సమయంలో నివాస గృహాల సమీపంలో పారిశుద్ధ్యం మెరుగుపరుచుకొని అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పాతబడి కూలడానికి సిద్దంగా ఉన్న ఇండ్లలో ఉండకుండా జాగ్రత్తపడాలని, వర్షాలకు గోడలు నాని అవి కూలి ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగ అశోక్, వార్డు అధికారులు నందిగా మ శంభయ్య, హనీఫ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు అందించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 25 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ డివిజన్‌లో వివిధ రకాల వ్యాపారాలు చేసే వ్యాపారులు ప్రజలకు, వినియోగదారులకు నాణ్యమైన మన్నికైన వస్తువులను అందించాలని డివిజన్ వినియోగ దారుల సంఘం కార్యదర్శి పందరి ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని టిజెఏ అనుబంధ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ చట్టప్రకారం ప్రతి వ్యాపారి ట్రేడ్ లైసెన్స్‌ను పొంది జిఎస్‌టి ఇతర అమ్మకం పనులు చెల్లించాలని కోరారు. కల్తీలేని వస్తువులు, ఆహార పదార్ధాలు వినియోగదారులకు అందించాలని లాభాపేక్షతో కల్తీ వస్తువులు, ఆహార పదార్ధాలు అమ్మవద్దని హెచ్చరించారు. అలాంటి వ్యాపారులపై తూనికలు, కొలతలు, ఫుడ్ సేఫ్టీతోపాటు రెవిన్యూ అధికారులకు దృష్టికి తీసుకు వెళ్లి చట్టప్రకారం శిక్షిస్తామని, జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసులు వేసి జరిమానా విధించే లా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అనాధ పిల్లలకు అన్నదానం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 25 ప్రభాతవార్త

పట్టణంలోని జిప్సి అనాధాశ్రమంలో శుక్రవారం ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు బాలసైదులు తన కూతురు వసుంధర జన్మదినం సందర్భంగా పేదఅనాధ విద్యార్థులకు ఒకపూట భోజనం ఏర్పాటు చేసి వారి ఆకలిని తీర్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నగేష్ రాదోడ్, దొడ్డా నర్సింహారావు, ములకలపల్లి రాంబాబు, బానావత్ వెంకటేశ్వర్లు, కోలా శ్రీనివాస్‌గౌడ్, గొబ్బి రాము, ఆశ్రమ నిర్వాహకులు దన్‌పాల్, హన్ను, మెరిగ సాయి, నాయక్ తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తుర్కపల్లి, జూన్ 25 ప్రభాతవార్త

ర్రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ కమాన్ వద్ద గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పార్వతీ బిక్షపతి( 35) తుర్కపల్లి నుండి వీరారెడ్డి పల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వాసాలమర్రి కమాన్ వద్ద కొండాపూర్ నుండి తుర్కపల్లి కి వెళ్తున్న గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతని చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు .కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# సహజ సిద్ద పద్దతులతో పత్తి సాగు

నడిగూడెం, జూలై 25, ప్రభాతవార్త:

సహజ సిద్ద పద్ధతులతో పత్తి సాగు చేయవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపీ ) తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వేణుగోపాలపురం లో పలువురి రైతుల పత్తి పంటను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం పత్తి పెరిగే దశలో ఉందని ఈ దశలో రసం పీల్చే పురుగులు ఆశిస్తాయని వాటి నివారణకు వేప గింజల కషాయం తయారు చేసుకొని ఆవు మూత్రం పేడలో కలిపి పిచికారీ చేయాలన్నారు. వేప కాషాయం లో అజాడిరెక్టిన్ అనే రసాయనం ఉండడం వలన రసం పీల్చే పురుగుల జీర్ణ వ్యవస్థను దెబ్బ తీస్తుందన్నారు. అలాగే ఆవు మూత్రం, ఇంగువ ద్రావణం కూడా పిచికారీ చేయవచన్నారు. ప్రస్తుతం నేలలో తేమ ఉన్నందున రక్షణ పంటలైన బంతి, ఆముదం పంటలను పంట చుట్టూ సాగు చేయాలన్నారు. దీంతో పత్తిపై నేరుగా కాకుండా రక్షణ పంటలపై చీడ పీడలు అశిస్తాయాన్నారు. ప్రకృతి వ్యవసాయం లో భాగంగా పత్తి లో అంతర పంటలుగా బెండ, వంగ, టమాటా, గోంగూర లాంటి పంటలు సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందవచన్నారు. ఈ పద్దతిలో సాగు చేయడం వలన రైతులకు సాగు ఖర్చులు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమం లో రైతులు రేఖ రామకృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణ శుక్ర అభిషేకములు

మేళ్లచెరువు జూలై 25 ప్రభాతవార్త



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీనగర్ కా లనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయం తోపాటు మండలంలో ని అన్ని గ్రామాలలో, అన్ని దేవాలయాలలో శుక్రవారం శ్రావణమాసం తొలి శుక్రవారం అభిషేకములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, మం గళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, అనేక పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరి గాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు ,మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు పాల్గొన్నారు.

# సిమెంట్ ఉత్పత్తులు నాణ్యవంతంగా ఉండాలి

మేళ్లచెరువు జూలై 25 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సౌత్ ఇండియా సిమెంట్ మ్యాన్‌ఫాక్చరర్స్ అసోసియేషన్ వారి 6వ ఇంటర్ ప్లాంట్ సమావేశంలో పలు సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ సిమెంట్ ఉత్పత్తులు నాణ్యవంతంగా ఉండాలని అన్నారు. పర్యావరణ ప రిరక్షణ కోసం మొక్కలను భారీ స్థాయిలో శ్రద్ధగా పెంచాలని అన్నారు. ప్రజలకు, పంటలకు నష్టం జరగకుండా కాలుష్యంను నివారించాలన్నారు. ఉద్యో గ కార్మిక కుటుంబాలకు కనీస సదుపాయాలు కల్పించాలని అన్నారు. కార్పోరేట్ సామాజిక బాధ్యత గ్రామాల అభివృద్దికి సహకరించాలన్నారు. విద్యుత్ వినియోగం, వేస్ట్ హీట్ రికవరీ, శాస్త్రీయ పద్ధతులు, తక్కువ ఖర్చుతో ఉన్నతమైన ఉత్పత్తుల గురించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. అన్ని పరిశ్రమల ప్రతినిధులను మై హోం మర్యాదలతో సత్కరించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఆపరేషన్ అధికారి చంద్రశేఖర్‌పాండే, ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావుతోపాటు పెద్ద సంఖ్యలో సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫోరం ద్వారా విద్యుత్ సమస్యల పరిష్కరిస్తాం

మిర్యాలగూడ జులై 25 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల కు నాణ్యమైన, మెరుగైన సేవలందించేందుకు వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సబ్ డివిజన్ లో సిఏస్సి కార్యాలయం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని ప్రత్యేక కోర్టు సీజీఎం, నెంబర్ ఫైనాన్స్ సిజిఆర్ఎఫ్ వ న్ ఎస్ రామాంజనాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరంలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కొరకు వెంకట్ తో కలిసి ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల ఫోరం, విద్యుత్ రెగ్యులేటరీ అథారిటీ ల ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులు విద్యుత్ సంస్థ నుండి మెరుగైన సేవలను పొందేందుకుగాను అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని, వినియోగదారులు తమ సమస్యలను మెయిల్ ద్వారా కూడా తెలియజేయవచ్చన్నారు. ఈ కోర్టు ద్వారా దీర్ఘకాలిక విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు అధికారులు ప్రత్యేక చొరవ చూపుతారన్నారు. డివిజన్ పరిధిలోని పలు మండలాలు చెందిన అనేకమంది తమ సమస్యలను ఫోరం



దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. వీలైనంత త్వరలో ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసచారి, ఏడీఈలు తిరుపతయ్య, కోడి రెక్క రవికుమార్, అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, ఏఈలు నాగేశ్వర రవీందర్ రెడ్డి, అజావత్ బాలు నాయక్ , శ్రీనివాస్, అమర్ సింగ్ నాయక్ , శరత్ కుమార్, మణిదీప్,మహేష్, నాగరాజు, హబీబ్, పాండురంగ,తోట వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, ఉపేందర్, శ్రీనివాస్, షఫీ, సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి, సీనియర్ లైన్స్పెక్టర్ మారం శ్రీనివాస్ తదితరులున్నారు.

## టీచర్ పిల్లలకు విజ్ఞాన వీచిక కావాలి

మిర్యాలగూడ జూలై 25 ప్రభాతవార్త

పొద్దున్నే పిల్లల్ని పుస్తకాల సంచిని లంచ్ బాక్స్ లతో మేకల్ని కబేళాలకు తీసు కెళుతున్నట్లు బడిలోకి లాక్కెల్లడం,పిల్లలు బడికెళ్లనని మొరాయించ కూడదంటే..బడి బడిలో టీచర్ ఆనందాన్ని పంచే విజ్ఞాన వీచికలా మారాలని తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. దామరచర్ల ఉన్నత పాఠశాలలో జరిగిన మండల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ పిల్లల్లో పుస్తక పఠనం పట్ల శక్తిని పెంచడం కోసం ఇప్పుడు నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఈఆర్టీ ద్వారా అందిస్తున్న కథల పుస్తకాలు ఎంతో దోహదపడతాయన్నారు. బడిలో ఓ తరగతి గదిని రీడింగ్ రూమ్ గా మార్చడం, రీడింగ్ కార్నర్ లో పిల్లలకు పుస్తకాలను అందుబాటులో ఉంచడం ద్వారా రోజూ ప్రార్థనలో ప్రతి పాఠం చెప్పే సందర్భంలో ఓ కథ చెప్పడం చిన్నగేయం పాడటంతో పిల్లల్లో పుస్తకం పట్ల కథలు చదవడం పట్ల ఆసక్తిని పెంచవచ్చు అని పేర్కొన్నారు. తరగతి ప్రతిరోజు క్లాసులో క్రియాశీలకంగా సృజనాత్మకంగా కథ చెబుతూ చెప్పిస్తూ పాట రాస్తూ పాడిస్తూ వీలైతే అవసరమైనప్పుడు కుర్చీలను వదిలి విద్యార్థుల మధ్య నృత్యం చేస్తూ విద్యార్థికి నిరంతరం వెలుగుల పంచే వెన్నెలగా టీచర్ చదువు పట్ల అనురక్తిని పెంచాలన్నారు. పిల్లల్లో సానుకూలమైన



మార్పుల కోసం అనుకూలమైన మానవీయ విలువలను పెంపొందించే కథలను చెబుతూ చదివించడం ద్వారా ఇతర పాఠ్యాంశాలలోకి ప్రశ్నలు అడగడం ప్రశ్నించనేయడం ద్వారా తరగతి గదిని విసుగును కలిగించే నిరాశక్తి కేంద్రంగా మార్చకుండా వెలుగులు పంచే ఆనంద నిలయంగా మార్చడం ద్వారా విద్యార్థులలో చదవడం రాయడం పట్ల పుస్తక పఠనం మానవీయ సామాజిక విలువలు పెంచడానికి ప్రతిరోజు రీడింగ్ రూములలో తమకు నచ్చిన భాషలోపుస్తకాలను చదివే స్వేచ్ఛనివ్వడం స్పందించనీయడం చేయాల న్నారు. మండల విద్యాధికారి బాలాజీ నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా పదవి విరమణ అనంతరం విద్యారంగా ప్రమాణాల పెంపుదల కోసం టీచర్లకు సృజనాత్మకంగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడానికి కృషి చేస్తున్న ప్రభాకర్ ని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండ వెంకటరెడ్డి, కేతావత్ ప్రసైదా నాయక్, ఏం బాలు తదితరులు అభినందించారు.

# పౌష్టికారాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ. జూలై 25 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టులోని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులను కొత్తగా నమోదు పెంచాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి కోరారు. శుక్రవారం స్థానిక వాసవీ భవన్ లో మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికారాన్ని అందరూ సద్వినియోగం చేసుకొనేలా చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి నెల పిల్లల కచ్చితమైన బరువులను గుర్తించి, వారిలో ఎస్ఎఎం, ఎంఎఎం పిల్లలను గుర్తించి, వారి తల్లులకు పౌష్టికాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు జరగకుండా, అదే విధంగా శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత మాట్లాడుతూ నెల వారి అంగన్వాడీ టీచర్లు నిర్వహించాల్సిన



కార్యక్రమాల గురించి వివరించారు. డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు యాప్ సాంకేతిక లోపాలు, సందేహాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు రాధిక, నాగమణి, లీలాకుమారి, పద్మ, వాణి, హేమాదేవి, మొహ్మద్ నజీమా బేగం, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, జులై 25 ప్రభాతవార్త

పెన్షన్ దారుల సమస్యలు ప్రభుత్వానికి తెలిసేలా ఆగస్టు 1న మిర్యాలగూడ లో పెద్ద ఎత్తున పెన్షన్ దారుల జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్య సమాజ్ మందిరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘాల శంబయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదిగల కోసమే ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏర్పడినప్పటికీ అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిందన్నారు. ఒంటరి మహిళలు, నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్లు రెండువేల నుండి 4 వేలకు పెంచాలని, కండరాల క్షీ ణత కలిగిన వారికి 15,000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆగస్టు 13న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేయడం కోసం ముందస్తుగా మిర్యాలగూడలో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా వికలాంగులు, పెన్షన్ దారులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త జానకిరామయ్య చౌదరి, సీనియర్ నాయకుడు దైదసత్యం మాదిగ, ఎమ్ఎస్ఎఫ్ జిల్లా నాయకుడు నూక పంగ మోహన్, దైద శ్రీను, వీహెచ్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి. హైమత్ ఖాన్, పాల్వాయి సుధాకర్, మదన్ నాయక్, రాచూరి సైదులు, పుట్టల నాగయ్య లు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

### రైతులు అందుబాటులో ఉన్న ఎరువులను ,విత్తనాలను వినియోగించుకోవాలి

వేములపల్లి , జూలై 25ప్రభాతవార్త :



వేములపల్లి మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) లో అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలను, రైతులు వినియోగించుకోవాలని వేములపల్లి, (పిఏసిఎస్) చైర్మన్ జడ రాములు యాదవ్ కోరారు,రైతులు తమ, తమ ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్ జిరాక్స్ లను వెంట తెచ్చుకొని,ఎరువులు, విత్తనాలను తీసుకోగలరని, ఎరువుల వివరాలు,, 1) యూరియా రేటు 266/2)డిఏపి 1350/3)స్పిక్ 20:20:20 013,1160/4)ఐ పి ఎల్ 20:20:013, 1090/5)14:35:14 , 1700/ 6)ఫోటాష్ (ఎమ్ ఓ పి ) 1550/7) జిప్సం 400/ గాను, విత్తనాలు 1)ఎమ్ టీ యు 1010(25 కిలోలు ) 995/2)కే ఎన్ ఎమ్ 118 (25 కిలోలు )995/ రూపాయలు ధర ఉన్నట్లు గాను, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

### కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికతనిఖీ

మాడుగులపల్లి, జూలై 25ప్రభాత వార్త



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, కుక్కడం ప్రాథమిక పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ బిక్షపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో విద్యార్థినిలు వల్లటి గాలులకు, సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున, విద్యార్థినీలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, తరగతి గదిలో వెలుతురు ఉండే విధంగా చూసుకోవాలని, మాట్లాడారు. అనంతరం వంటగది శుభ్రత, కిచెన్ సామాగ్రిని పరిశీలించి వంట సామాగ్రి, కూరగాయల స్టోరేజ ని పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట, ఎస్ ఓ వసంత కుమారి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నదియా తభస్సుమ్, కస్తూర్బా ఉపాధ్యాయురాళ్లున్నారు.

### అంగన్వాడి కేంద్రాలకు వంటగ్యాస్ పొయ్యిలు ఇవ్వాలని వినతి

మిర్యాలగూడ. జూలై 25 మిర్యాలగూడ

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు పప్పు కుక్కర్లు, వంట గ్యాస్ పొయ్యిలు ఇవ్వాలని కోరుతూ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలోశుక్రవారం నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమతలకు వినతిపత్రం సమర్పించారు.అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, జిల్లా కమిటి సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ,నాయకురాలు సిహెచ్ రామాంజమ్మ, రఫీదా బేగం, సంధ్య, స్వరాజ్యం, రజితలు పాల్గొన్నారు.



## రోడ్డు మరమ్మత్తులు చేయాలని నిరసన



మఠంపల్లి. జూలై 25 ప్రభాతవార్త:

మండలంలోని అవరేణి కుంట తండా నుంచి పెదవీడువెళ్లే ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారి చెరువును తలపిస్తుందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలనికోరుతూ శుక్రవారం తండావాసులు రోడ్డుపై బురదలో నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యం వివిధ పనుల నిమిత్తం తండా నుండి పెదవీడు ప్రజలు వెళ్తుంటారని రోడ్డు గుంతల మయంగా మారి వెళ్లేందుకు వీలు లేకుండా ఉందని అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొండా నాయక్, వేణు సుజాత బుజ్జి మంగమ్మ సోమలి పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం

నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్ క్లబ్బుఆధ్వర్యంలో శుక్రవారం సోమవరం గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుండెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైనవారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరువినియోగించుకోవాలనికోరారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వాతి, హాస్పటల్ మేనేజ్మెంట్ బృందం చారి, క్లబ్ సభ్యులు తక్కెళ్ళ నాగార్జున, బాల వెంకటేశ్వర్లు, గంధం శావయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. జూలై 25 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించే దుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ట్రిబుల్ ఐటీ విద్యార్థులకు సన్మానం

నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యను అభయసించిఉత్తమ ప్రతిభ కనపరిచి ట్రిబుల్ ఐటీ లో స్థానం సాధించిన విద్యార్థులు జి శృతి, ఎస్ గీతిక లను అరిబండి ట్రస్ట్ ఆధ్వర్యం లో శుక్రవారం ఘనంగా సన్మానించి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున నగదు పారితోషికాన్ని పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్ న్యాయవాది సుంకర క్రాంతి కుమార్ అందజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెంచికలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని చదువులో ఉన్నత శిఖరాలకు వెళ్లే విద్యార్థులకు ఎల్లప్పుడూ గ్రామస్తుల సహకారం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే అరిబండి లక్ష్మీ నారాయణ జ్ఞాపికగా ట్రస్ట్ నుంచి సహకారం అందజేసినట్లు తెలిపారు. ఉన్నత చదువుల కోసం డబ్బు లేదని బాధతో ఎవరు ఉండవద్దని ఉన్నత శిఖరాలకు వెళ్లే విద్యార్థు లకు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు సిరికొండ అనిల్ కుమార్ జింకల

## దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి



నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త

భూ సమస్యలను పరిష్కరించడంకోసం ప్రభుత్వం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులనుపరిశీలించి సత్వరంగా పరిష్కరిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ పరసు రాంబాబు అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడుతూమండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో భూములకు సంబంధించిన వివిధ సమస్యలపైన మొత్తం 2072 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటికే 1500 మందికి నోటీసులు జారీ చేశారని 20 మంది రైతుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించారని తెలిపారు. మిగిలిన దరఖాస్తులలో న్యాయమైన వాటిని గుర్తించి సమస్యలను పరిష్క రించాలన్నారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడంతో నిర క్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సురిగి సైదులు, డిప్యూటీ తహసీల్దార్ మోనిక, ఆర్ఐ నర్సయ్య, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా శ్రావణమాసం పూజలు



గరిడేపల్లి, జూలై 25, ప్రభాతవార్త

:మండల కేంద్రమైన గరిడేపల్లిలో గుండాలమ్మ దేవాలయంలో, పలువురు మహిళలు స్వగృహాలలో శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా శుక్రవారం ఘనంగా లక్ష్మీ దేవి పూజలు నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారంతో ప్రారంభం కావడంతో పలువురు మహిళలు మైండ్లలో లక్ష్మీ దేవిని అలంకరించుకుని లలిత సహస్రనామం, విష్ణు సహస్రనామం అలా పనిచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతోపాటు గుండాలమ్మ దేవాలయంలో మహిళా భక్తుల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, నిరాజనం, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచితంగా టై,బెల్ట్,ఐడి కార్డు పంపిణీ

గరిడేపల్లి,జూలై 25, ప్రభాతవార్త

:మండల కేంద్రంలోని వెంకట్రాంపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా టై,బెల్ట్,ఐడి కార్డుల ను ప్రధానోపాధ్యాయులు పిట్ట వీరస్వామి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తన వంతు బాధ్యతగా చేయుతనందించా లన్న లక్ష ్యంతో అందించినట్లు తెలిపారు.విద్యార్థులకు మూడు వేల రూపాయలు విలువగల టై,బెల్ట్, ఐడి కార్డుల పంపిణీ చేసి ఉదారత చాటుకున్న ప్రధానోపాధ్యాయులను గ్రామస్తులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

గరిడేపల్లి, జూలై 25, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మండల విద్యాధికారి చత్రునాయక్ కోరారు. శుక్రవారం కొత్తగూడెం, రంగాపురం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఆగస్టు 15 వరకు అందరూ విద్యార్థులకు చదవడం రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు అందరికీ వచ్చే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. తరగతి




## 100 రోజుల ప్రణాళికలో మొక్కలు నాటిన అదనపు కలెక్టర్ రాంబాబు



నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో 54వ రోజు శుక్రవారం 6 వార్డులోని తాసిల్దార్ కార్యాలయం బైపాస్ రోడ్డులో జిల్లా అదనపు కలెక్టర్ పరసు రాంబాబు వనమహోత్సవంలో మొక్కలు నాటారు, స్థానిక 2వ వార్డులోని విద్యానగర్ ప్రాంతాన్ని పరిశీలించి తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం,డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకుఅవగాహనకల్పించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి తహశీల్దార్ సురగిసైదులుటి పి ఎస్ అంజయ్య కార్యాలయ అధికారులు వార్డు అధికారులు కార్యాలయ సిబ్బంది మెప్మా ఆర్ పి లు ప్రజా ప్రతినిధులు సమ భావన సంఘ సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ్గ విజయదుర్గా ఆలయంలో శ్రావణ సందడి

నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణ లో దర్శనమిచ్చారు, ఆలయ పూజారి ములుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పూలమాలలతో , పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు, నేరేడుచర్ల పరిసర ప్రాంత మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, మహిళా భక్తుల రాకతో ఆలయం సందడిగా కనిపించింది, భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ పర్యవేక్షి ంచి తీర్థ ప్రసాదాలు అందజేశారు

## మూసీ పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నేరేడుచర్ల జూలై 25 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం లోనిమూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే గ్రామ ప్రజలు ప్రస్తుత వర్షాకాలంలో మూసి వరదల పట్లఅప్రమత్తంగా ఉండాలని నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు శుక్రవారం అన్నారు. కేతేపల్లి వద్ద మూసీ ప్రాజెక్ట్ రెండు క్రస్ గేట్లు ఎత్తి దిగువకు 1260 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నందున వరద ఉధృతి ఎక్కువగా వస్తుందని అన్నారు. మండలంలోని సోమారం, యల్లారం, పులగంబండ తండా, రోళ్లవారిగూడెం, మునిి ఒడ్డు తండా గంటవాలగూడెం, చిల్లేపల్లి గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చేపల వేట కోసం ఎవరు మూసీలోకి దిగకూడదని, సమీప ప్రాంత రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైన ప్రమాధం సంభవిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమచారం అందించాలని కోరారు.



## స్వచ్ సర్వేక్షన్ సర్వే



తుర్కపల్లి, జూలై 25 ప్రభాతవార్త

స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే లో భాగంగా తుర్కపల్లి మండలం తుర్కపల్లి ,గంధ మల్ల ,మల్కాపూర్ గ్రామాలను శుక్రవారం కేంద్ర బృందం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో తడి, పొడి చెత్త నిర్వాహన తీరుపై స్వయంగా గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం, పిహెచ్సి సబ్ సెంటర్ ,ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ, మొక్కల సంరక్షణకు తీసుకుంటున్న శ్రద్ధ, వ్యక్తిగత మరుగుదొడ్ల పరిస్థితి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బృందం అధికారులు వనజ ,జుబేదా బేగం, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,ఎంపీఓ డి. వెంకటేశ్వర్లు, ఏపీవో ఎర్ర నారాయణ, ఈసీ యశోద, పంచాయతీ కార్యదర్శులు శైలజ , చంద్రమోళి, కొండయ్య ,నాగరాజు, మధు ,సురేష్ ,అరుణ్, నవీన్ ,సందీప్ రెడ్డి, మహమ్మద్ అల్తాఫ్ ,రామ్ నాయక్, పద్మజ, జ్యోతి , ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్లు నాగబాబు మురళి సాంకేతిక సహాయకులు భాస్కర్, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## సామూహిక కుంకుమార్చ



యాదగిరిగుట్ట జూలై 25 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి చెంతన గల మహిమాన్విత లోటస్ టెంపుల్ లో శ్రావణమాసం మొదటి రోజు శుక్రవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు చేపట్టిన ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం కుంకుమార్చన కార్యక్రమాన్ని వాసవి అమ్మవారి ముందు నిర్వహించారు. అనంతరం మహిళలకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు,, ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య, కోశాధికారి బచ్చు చంద్రీశ్వర్, సహాయ కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, కార్యదర్శి ఉప్పల రమేష్, యాదగిరిగుట్ట ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మోటకొండూర్ జూలై 25 ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనో హర్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా రిజిస్టరు, ఔట్ పేషెంట్ రిజిస్టర్ ను, ఇన్ పేషెంట్ రిజిస్టర్ ను, ల్యాబ్ రిజిస్టర్ లను, ఫార్మసీ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. డయేరియా, డెంగ్యూ లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని .ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని . గ్రామ పారిశుధ్య సిబ్బంది, ఇతర అధికారుల సహకారంతో డ్రైడే, ఫ్రైడే నిర్వహించి, సీజనల్ వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య అధికారి డాక్టర్ విజయ్ , వైద్య సిబ్బందికి సూచించారు సమయ పాలన పాటించాలని అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుగుణ, స్టాఫ్ నర్స్ కవిత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, సందీప్,అంజయ్య, జయమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాల కార్మికుల్ని బడిలో చేర్పించిన ఆపరేషన్ మస్కాన్ పోలీస్ టీం..

ఆలేరు జులై 25 ప్రభాతవార్త

ఆలేరు మండలం మంతపురి గ్రామ శివారులో గల కోళ్ల ఫారం లో పనిచేసే ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు బాల కార్మికులను గుర్తించి మంతపురి ప్రాథమిక పాఠశాలలో యాదాద్రి ఆపరేషన్ మస్కాన్ పోలీస్ టీం వారు చేర్పించారు. ఈ సందర్భంగా యాదాద్రి డివిజన్ మస్కాన్ టీం ఇన్చార్జి ఎస్సై బనావత్ ఆనంద్ నాయక్ మాట్లాడుతూ.తెలంగాణ పోలీస్ శాఖ వారు బాల కార్మికుల నిర్మూలన కోసం విస్తృతంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ మస్కాన్ లో భాగంగా యాదాద్రి డివిజన్ మస్కాన్ పోలీస్ టీం వారికి ఈనెల 17వ తేదీన ఆలేరు మండలపురి గ్రామ శివారులోని కోళ్ళ ఫారం లో పనిచేస్తున్న పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. శుక్రవారం స్కూల్లో చేర్పించిన పిల్లలకు స్కూల్ బ్యాగులు, పెన్నులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ బండారి ప్రసాద్, రాజు నాయక్, రవితేజ, అశోక్ ఉమెన్స్ కానిస్టేబుల్ కృష్ణ భవాని పిల్లల సంక్షేమ శాఖ సిబ్బంది హరిబాబు, ఎస్జీవో అశ్విని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసులు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు

## కోలాట భజన మండలి నృత్యం



రాజపేట జూలై 25 ప్రభాతవార్త

శ్రీశైలంలో స్వర్ణ రథోత్సవం ముందు శ్రీ శ్రీనివాస కోలాట భజన మండలి బృందం భక్తి పాటలతో నృత్యం చేసి స్వామివారి ఆశీస్సులు,భక్తుల ప్రశంసలు పొందారు. శుక్రవారం శ్రీ శ్రీనివాస కోలాట భజన మండలి ఇన్చార్జి మాస్టర్ శశికళ శ్రీనివాసరావు వివరాలు చెప్పారు. శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని శ్రీ స్వామివారి అమ్మవార్ల స్వర్ణ రథోత్సవం ఊరేగింపు ముందు 48 మహిళ భజన మండలి బృందం కోలాటంతో నృత్యం చేస్తూ తమ భక్తుని చాటుకున్నారు. మొదటగా గణపతి పాటతో కార్యక్రమాన్ని ప్రారంభించి 6 భక్తి పాటలతో కోలాటం నృత్యం చేస్తూ స్వర్ణ రథం ముందు తిరువీధిలో ఊరేగింపుగా ముందుకు సాగారు. పరమశివుడిని కొలుస్తూ స్వామి వారి పాటలతో కోలాటం చేస్తూ రథం ముందు సాగడం ఎంతో అనుభూతిని కలిగించిందని మాస్టర్ శశికళ తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా పరమ శివుడిని వేడుకున్నారు. కూకట్ పల్లి ఆస్ బెస్ట్ ఆస్ కాలనీ పాపిరెడ్డి నగర్ భక్త మహిళలు శ్రీ శ్రీనివాస కోలాట భజన మండలి బృందంగా ఏర్పడి శ్రీశైలంలోని స్వర్ణ రథోత్సవం ముందు సేవా కార్యక్రమంలో పాల్గొన్నట్లు శశికళ శ్రీనివాసరావు వివరించారు. అనంతరం ఆలయ ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, వేద పండితులు ప్రత్యేకంగా అభినందించి మెమెంతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆలయంలో స్పర్శ దర్శనం కలిగించి తీర్థ ప్రసాదాలు అందజేసిన అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తమకు ఎంతో ఆనందం కలిగిందని శ్రీ స్వామివారి ఆశీస్సులను అందుకున్నట్లు కోలాట భజన మండలి బృందం సభ్యురాలు ధర్మ సుజాత తెలిపారు. అవకాశం వస్తే స్వామివారి పిలుపుమేరకు మరోసారి శ్రీశైలంలో స్వామివారి చెంతన కోలాట భజన చేయనున్నట్లు తెలిపారు.

## ఎంపీడీవోను సన్మానించిన గ్రామీణ వైద్యులు



తుర్కపల్లి, జూలై 25 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నూతన ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ని సు్శ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,ఎంపీవో వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు తునికి శ్రీనివాస్ పాల్గొన్నారు




## కమిషనర్ కు వినతిపత్రం అందజేత



ఆలేరు జులై 25 ప్రభాతవార్త

ఆలేరు నగర పురపాలక సంఘం 12 వ వార్డు లో పరిశుద్ధ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ అధ్వర్యంలో కమిషనర్ బి. శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వార్డులోని కురుమ సంఘం నుండి నవజీవన్ బీడీ ఫ్యాక్టరీ వరకు డ్రైనేజీని సమస్యను పరిష్కరించి , దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేయాలనీ, దూడల యాదగిరి ఇంటి ముందున్న ఆలేటి నరసింహులు శిథిలావస్థలో ఉన్న ఇంటిలో పందులు, కుక్కలకు నిలయంగా మారి అటు వచ్చు పాదాచారుల మీదికి వస్తున్నాయని, ఆలేటి అజయ్ కుమార్ నివాసం ప్రక్కన కొయ్యడ ఆంజనేయులు శిథిలావస్థలో ఉన్న నివాసాన్ని కూడా తక్షణమే పట్టణ ప్రగతిలో వీటిని సరి చేయగలరని కోరారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు ఆలేటి అజయ్, ఎండీ గోరెమియా సీసా ప్రవీణ్, మోర్తల సంతోష్ రెడ్డి, ఎస్ కే మహమ్మద్,ఎండీ ఫయాజ్, నరేష్, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

తుర్కపల్లి ,జూలై 25 ప్రభాతవార్త



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బింగి సాయిలు, పడాల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆకుల బాలరాజు, కోట జాన్సన్, బింగి బాలయ్య, సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు

## పాముకుంట గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే

రాజాపేట జూలై 25 ప్రభాతవార్త

పాముకుంట గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సర్వేలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ సంస్థలు అయిన గ్రామపంచాయతీ కార్యాలయము, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, తడి ,పొడి చెత్త నిర్వహణ మరియు పారిశుద్ధ అలవాట్ల పై సర్వే చేశారు. గ్రామంలోని స్వచ్ఛభారత్ లబ్ధిదారుల గృహాలను సందర్శించి మరుగుదొడ్ల వినియోగము, గృహాలకు సంబంధించిన తడి చెత్త ,పొడి చెత్త మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణ సంబంధించిన సర్వే నిర్వహించారు. జుబేదా బేగం నిర్వహించిన సర్వేలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగవేని ,పంచాయతీ కార్యదర్శులు ఆంజనేయులు, లక్ష్మణ్, మోనిక,చక్రదారి జిల్లా ఎస్ బీఎం కోఆర్డినేటర్స్ నాగబాబు, టీఎలు శ్రీకాంత్,సాగర్ గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జాల గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సర్వే గురువారం నిర్వహించారు. పాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, తడి ,పొడి చెత్త నిర్వహణ మరియు పారిశుద్ధ అలవాట్ల పై సర్వే చేపట్టారు. గ్రామంలోని స్వచ్ఛభారత్ లబ్ధిదారుల గృహాలను సందర్శించి వారి మరుగుదొడ్ల వినియోగము, గృహాలకు సంబంధించిన తడి చెత్త ,పొడి చెత్త మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణ సర్వేను చేపట్టారు. ఈ సర్వేలో వనజ సర్వే నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆవుల కిషన్, పంచాయతీ కార్యదర్శులు ఉమేష్, మమత, పవన్ కుమార్, జిల్లా ఎస్ బీఎం కోఆర్డినేటర్స్ మురళి, టీఎలు శ్రీనివాస్, బాలరాజు గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సూర్యాపేట



## స్వచ్ఛతలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం

సూర్యాపేట, జూలై 25(ప్రభాతవార్త)

:పట్టణాలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభుత్వం పటిష్ట నిర్ణయాలు తీసుకుంటోందని, వాటిని ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 45వ వార్డులో 100 రోజుల ప్రణాళికతో పాటు వనమహోత్సవం లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. చెత్త వేరు వేరు చేయడం, డ్రైనేజీ నిర్వహణ, సౌకర్యాల మెరుగుదల వంటి విషయాలపై ప్రజలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కాలనీల ప్రముఖులు పాల్గొన్నారు. వార్డు స్థాయిలో ఉండే సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి నివాసదారుడి సహకారంతోనే పట్టణాన్ని శుభ్రంగా, పర్యావరణ హితంగా ఉంచడం సాధ్యమవుతుందని, అందరూ భాగస్వాములై పని చేయాలన్నారు.



ఇదిగాక పట్టణాన్ని పచ్చదనం గా ఉంచడానికి గాను మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ఇందుకు గాను ప్రజలు పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని కోరారు. పట్టణాభివృద్ధి లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీ.ఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏ.ఇ తిరుమలయ్య, ఆర్.ఐ గౌసుద్దీన్ ,మనోజ్ ,వార్డు అధికారి బాలగాని శ్రీనాథ్ ,టీఎంసీ శ్వేత, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, సయ్యద్ సమ్మి మహిళా సంఘముల సభ్యురాళ్ళు పాల్గొన్నారు.

## కీటకాల వల్ల సంక్రమించే వ్యాధులపై అవగాహన కార్యక్రమం

.నాగారం జూలై 25 (ప్రభాత వార్త

కీటకాల వల్ల సంక్రమించే వ్యాధుల పై మండల పరిధిలో నీ ఫణిగిరి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మేరీ మదర్ ప్రవేట్ పాఠశాల లో శుక్రవారం డాక్టర్ యానగందుక నాగరాజు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష కాలంలో మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. మురుగు నీటి లో దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా బోధ కాలు వ్యాధి మెదడు వాపు లాంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయని అని తెలిపారు. ముఖ్యంగా ఈ వర్షకాలంలో కలుషితమైన నీళ్ల త్రాగడం ఆహార పదార్థాలు తినడం వలన టైఫాయిడ్ నీళ్ల విరేచనాలు బంక విరేచనాలు కలరా కామెర్లు వ్యాధి సంభవించే అవకాశము ఉంది అని అన్నారు. ప్రతి



ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని కాచి వడబోసి నీటిని త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ ఇంచార్జీ హెడ్ మాస్టర్ మక్సుద్ మహమ్మద్ సూపర్ వైజర్ రామచంద్ర ఎం ఎల్ హెచ్ పి సరస్వతీ కళ్యాణి ఉపాధ్యాయులు ఆశ కార్యకర్తల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుధా బ్యాంకు 26వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం

సూర్యాపేట టౌన్, జూలై 25, (ప్రభాతవార్త:

స్థానిక త్రివేణి గార్డెన్స్ ఏసీ ఫంక్షన్ హాల్ లో సుధా బ్యాంక్ 26వ వార్షిక సర్వసభ సమావేశం జరిగింది. గత 26 సంవత్సరాలుగా సుధా బ్యాంక్ లాభాలను వాటాదారులకు డివిడెంట్ రూపంగా పంచుతూ సమాజ పురోభివృద్ధికి తమ వంతు బాధ్యత వహిస్తుందని బ్యాంకు వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలియజేశారు. గత సంవత్సరానికి 7 బ్రాంచులుగా ఉన్న సుధా బ్యాంక్ ,ఈ ఆర్థిక సంవత్సరంలో హయత్ నగర్ చౌటుప్పల్ లో మరో రెండు బ్రాంచ్ లు కొత్తగా ఏర్పాటు చేయబోతున్నట్లు ,రాబోయే సంవత్సరంలో మరో మూడు బ్రాంచీలు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు ఈ వాటాదారుల వార్షిక సర్వసభ్య సమావేశానికి బ్యాంక్ చైర్మన్ మీలామహదేవ్ అధ్యక్షత వహించి వాటాదారులకు స్వాగతం తెలియజేశారు. వార్షిక పద్దులను మేనేజింగ్ డైరెక్టర్ ప్రవేశపెట్టి వాటాదారులచే ఆమోదింపజేశాడు. చైర్మన్ నివేదికను బ్యాంక్



డైరెక్టర్ కక్కిరేణి చంద్రశేఖర్ సమర్పించగా ,బ్యాంకు వైస్ చైర్మన్ శ్రీమతి పానుగోటి నిర్మల మహిళలు తమ సొంత ప్రణాళికలతో బ్యాంకింగ్ సౌకర్యాలను అందిపుచ్చుకొని సమాజంలో మరింత ముందుకు నడవాలని తెలిపారు. ఈ సంవత్సరానికి వచ్చిన ఒక కోటి 66 లక్షల(1,66,08,510) లాభాన్ని వివిధ రిజర్వులకు మళ్ళించగా వాటాదారులకు 15!! డివిడెంట్ పంచుతున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ తెలియజేశారు. తన 28 సంవత్సరాల సుదీర్ఘ పనివిధానం తో సుధా బ్యాంక్ ఈరోజు జాతీయ అంతర్జాతీయ స్థాయి సంస్థల మెప్పు పొంది ఇటీవల ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ పొందినట్లుగా తెలియజేశారు.

## ప్రభుత్వ దవాఖానాలో అన్ని విభాగాల్లో మెరుగైన సేవలు అందించాలి

సూర్యాపేట జూలై 25 (ప్రభాతవార్త

:ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ఆసుపత్రిలోని వివిధ శాఖలకు చెందిన హెచ్వోడిలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దావాఖానాకు వచ్చే పేషెంట్ల విషయంలో హౌస్ కీపింగ్ సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు నర్సింగ్ సూపరెంట్ హౌస్ కీపింగ్ సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు ఆసుపత్రిలో ఓపి రిజిస్ట్రేషన్ పి హెచ్ ఐ ఎం ఎస్ నందు చేయాలని తెలిపారు. ఆసుపత్రి హెచ్ ఓ డి లు ఓపీలను జాగ్రత్తగా గమనించాలన్నారు వైద్య సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని తెలిపారు ఓటి షెడ్యూల్ ప్రకారం అన్ని శస్త్ర చికిత్సలు, ఎం సి హెచ్ నందు డెలివరీలు ఎక్కువ జరిగేలా చూడాలని ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగే వ్యవహరించాలన్నారు టీబీ రోగులు కూడా ప్రత్యేక విభాగం ఏర్పాటుచేసి మెరుగైన సేవలు అందిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ స్టోర్స్ విభాగం నందు మందుల స్టాక్ వివరాలు, ఆసుపత్రిలోని ఔషధ కమిటీ అత్యవసర ఔషధాలు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పేద ప్రజలకు ఎక్కువగా డబ్బులు వైద్యం విద్యకు ఖర్చుపుతున్నావని, ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించి వారిని ఆదుకోవాలని తెలిపారు పీహెచ్సీ జిజిహెచ్ లకు రక్త పరీక్షల రిపోర్టులు ఆలస్యం కాకుండా ని విడుదల చేయాలని తెలిపారుసిటీ స్కాన్ ఎక్రే విభాగం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు సదరన్ నిర్వహణ జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు బ్లడ్ బ్యాంకు నందు అవసరమైన అన్ని బ్లడ్ గ్రూపులు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు ఆసుపత్రిలోని సీసీ కెమెరాలు అన్ని నిర్వహణలో ఉండేటట్లుగా చూడాలన్నారు వారంలో మూడుసార్లు శాఖల హెచ్ ఓ డి లు సమావేశమై సమస్యలు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరిడెంట్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జయలత, డాక్టర్ శ్రీకాంత్, అన్ని విభాగాలకు చెందిన హెచ్వోడీలు పాల్గొన్నారు.




## కస్తూర్బా కళాశాలలో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

అడ్డగూడూరు, జూలై 25, (ప్రభాతవార్త:

మండల పరిధిలోని కంచనపల్లి కస్తూర్బా కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ఖాళీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పద్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 20, బైపీసీలో 15 సీట్లు భర్తీ కొరకు అర్హులైన విద్యార్థులు పదోతరగతి మెమో, టిసి, బోనఫైడ్, ఆధార్ కార్డు, కుల ఆదాయ, ధ్రువీకరణ పత్రాలతో ఆగస్టు ఒకటో తేదీ లోపు కళాశాలలో దరఖాస్తు అమె చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తిరుమలగిరి జూలై 25 (ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇటీవల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలతో కుదుర్చుకున్న ఒప్పందాల అమలుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య డిమాండ్ చేశారు. ఆ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం తిరుమలగిరి పెన్షనర్స్ భవన్ లో జరిగినది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 1972 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్స్ రూల్స్ సవరణ చట్టం పెన్షనర్లకు ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలని, పిఆర్సీ నివేదిక తెప్పించి 2023 జూలై నుండి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వమైనా పెన్షనర్లను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి వెంటనే రావలసిన బెనిఫిట్స్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భారీ వర్ష సూచనలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

.తిరుమలగిరి జూలై 25 (ప్రభాతవార్త.



అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ప్రజల భద్రత దృష్ట్యా మండలాల్లోని అన్ని గ్రామాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అవసరమైన చోట హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని, సిబ్బందిని నియమించాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా పని చేయాలని మండల తాసిల్దార్ హరిప్రసాద్ సూచించారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్, మీటర్స్ తో జాగ్రత్తగా ఉండాలి. నీటి ప్రవాహం వద్ద సెల్ఫీలు దిగవద్దు ప్రమాదాల బారినపడవద్దు అని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలను నిదానంగా నడపాలి అని కోరారు. గ్రామాలలో అధికారులు మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని ఆదేశించారు.

## ఇంటింట విరివిగా మొక్కలను నాటాలి

*చౌటుప్పల్, జూలై 25 ప్రభాతవార్త*



పచ్చతనంతోనే ప్రగతికి మెట్లు అని, విరివిగా చెట్ల పెంపకం చేపట్టాలని చౌటుప్పల్ మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 1వ వార్డు పరిదిలోని లింగారెడ్డిగూడెంలో ముత్యాలమ్మ దేవాలయం ప్రాంగణంలో శుక్రవారం చేపట్టిన వన మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఇంటింటికి విరివిగా మొక్కలను నాటేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. దీంతో కాలనీలు పచ్చటి వాతావరణంతో ఆహ్లాదకరమైన వాతారణాలుగా తయారు అవుతాయన్నారు. ఈ సందర్బంగా ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అంజయ్య, హనుమాన్ ప్రసాద్, రేణుకుమార్, వార్డు ఇన్స్‌పెక్టర్ సునిల్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

*చౌటుప్పల్, జూలై 25 ప్రభాతవార్త*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు డా॥నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. నేలపట్ల గ్రామంలో బిజెపి ఎన్నికల సన్నాహాయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం తీసుకోవాల్సిన అంశాలను పార్టీ శ్రేణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన జిల్లా, మండల, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 25 ప్రభాతవార్త*



వలిగొండ మండంలో ఈ నెల 29న నిర్వహించే సిపిఐ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కర్యదర్శివర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపురంలో మహాసభలను విజయవంత చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, సుర్వి నర్సింహా, పల్లె మల్లారెడ్డి, యాదగిరి, రుద్ర రాములు, బీమనపల్లి గాలయ్య, మొగుదాల సత్తయ్య, చిలువేరు అంజయ్య, గొల్లూరి సత్యనారాయణ తదితరులున్నారు.

## ఫెరోజుద్దీన్ మరణం ఈ ప్రాంతానికి తీరనిలోటు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 25 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలానికి చెందిన సీనియర్ మైనార్టీ నాయకులు గౌసొద్దిన్ ఖురేషీ కుమారుడు ఫెరోజుద్దీన్ ఖురేషి మరణం ఈ ప్రాంతానికి తీరనిలోటని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు అన్నారు. శుక్రవారం ఆయన మరణం వార్త తెలుసుకుని నారాయణపురంలోని ఆయన నివాసానికి చేరుకుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అదే విధంగా సీనియర్ జర్నలిస్టు చిలువేరు వీరేశం తండ్రి చిలువేరు నర్సింహా మృతి చెందగా, ఆయన నివాసానికి చేరుకుని వీరేశంను పరమార్శించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, సుర్వి నర్సింహా, పల్లె మల్లారెడ్డి, యాదగిరి, రుద్ర రాములు, బీమనపల్లి గాలయ్య, మొగుదాల సత్తయ్య, చిలువేరు అంజయ్య, గొల్లూరి సత్యనారాయణ తదితరులున్నారు.

## వీరేశంను పరమార్శించిన మైనార్టీ సెల్ నాయకులు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 25 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంకు చెందిన సీనియర్ జర్నలిస్టు చిలువేరు వీరేశం తండ్రి చిలువేరు నర్సింహా మృతి చెందాడు. శుక్రవారం మైనార్టీ సెల్ నాయకులడు ఎండి.ఫయాజ్ బాయి ఆద్వర్యంలో ముస్లీం సోదరులు వీరేశం నివాసానికి చేరుకుని పరమార్శించారు. వీరేశంను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ముస్లీం నాయకులు ఎండి.రహీం షరీఫ్, సోయల్ అబ్దుల్ బారీ, మసూద్, హజాం, అలీఖాన్, వాజిద్ తదితరులున్నారు.

## ఫోర్జరీ చేసిన మీసేవా నిర్వాహకుల అరెస్టు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 25 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల మెడికల్ ఆఫీసర్ డా॥రవీణ సంతకాన్ని కల్యాణ లక్ష్మీ పథకంలో ఫోర్జరీ చేసిన విషయంలో మీసేవ నిర్వాహకులైన గవ్వల సందీప్, చిల్లాపురంకు చెందిన మెరుగు శేఖర్‌లను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. కల్యాణ లక్ష్మీ పథకంపై వచ్చిన ఫోర్జరీ సంతకాలపై తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి పూర్తి స్థాయిలో కల్యాణ లక్ష్మీ పథకంకు చెందిన ఫైల్స్‌ను విచారించారు. వైద్యులైన డా॥జోస్నా, డా॥రవీణల సంతకాలను తనిఖీ చేయగా, 12 ఫైల్స్‌లో తప్పుడు సంతకాలు ఉన్నాయని, స్టాంప్ ప్యాడ్‌ను డ్యూప్లీకేట్‌గా తయారు చేసించి సంతకాలను ఫోర్జరీ చేసినట్లు అంగీకరించడంతో సదరు మీసేవా నిర్వాహకులను అరెస్టు చేసినల్లు పోలీసులు తెలిపారు.

## జూనియర్ కళాశాలలో మొక్కలు నాటిన ప్రిన్సిపల్

*తిరుమలగిరి జూలై 25 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవంలో భాగంగా ప్రిన్సిపాల్ బచ్చలకూరి మృత్యుంజయ కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భావితర భవితవ్యం ప్రకృతి మీదనే ఆధారపడి ఉందని, ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని తెలియజేశారు. కళాశాల సీనియర్ అద్యాపకులు బాల్త శ్రీనివాస్ , గుండగాని శ్రీనివాస్ , మరియు అధ్యాపక,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

*సూర్యాపేట టౌన్, జూలై 25, ప్రభాతవార్త*

:శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అమ్మవారికి వడిబియ్యం పోశారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని చీరలు, రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వైభవలక్షి ్మ వ్రతం నిర్వహించారు.ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారిని ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ అన్న ప్రసాదం నిర్వహించారు.






## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా  గాజుల మహేందర్

*తుంగతుర్తి . జూలై 25. ప్రభాతవార్త*



గాజుల గూడెం గ్రామానికి చెందిన గాజుల మహేందర్ ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రం అందుకున్నారు. వేములవాడలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయనను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన మున్నూరుకాపు నాయకులకు, సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

*సూర్యాపేట టౌన్, జూలై 25, ప్రభాతవార్త:*

రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానం చేయడం ద్వారా ఆ రక్తం ప్రాణపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతుందని అమర్నాథ్ మల్టీ స్పెషలిటీ ఛైర్పర్సన్, జనరల్ సర్జన్ డాక్టర్ అనంతుల అనూష అన్నారు. శుక్రవారం అమర్నాథ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో ఆసుపత్రి సిబ్బంది 20మందిచే రక్తదానం చేయించి ఆ రక్తాన్ని సాయి బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షకాలం కావడంతో సీజనల్ వ్యాధుల్లో భాగంగా డెంగ్యూబారిన పడే వారికి ప్లేట్లేట్లు పడిపోయే అవకాశముందని అలాంటి వారి కోసం ముందుగా రక్తాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. ఆపదలో రక్తం కావాలంటే దొరకదు కాబట్టి తాము ముందుగా తమ సిబ్బందితో రక్తదానం చేయించి అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరమున్న వారు సాయి బ్లడ్ బ్యాంకు ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్ నాయక్, డాక్టర్ జి.రాగినితో పాటు ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

## అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నదానం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 25*

ప్రసిద్ధ శైవ క్షేత్రంగా భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమావాస్య ప్రత్యేక పూజలు ఎంతో ప్రత్యేకం,మహిమాన్వితం.అమావాస్య రోజు స్వామిని దర్శించడానికి రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారు.స్వామిని దర్శించుకోడానికి వివిధ ప్రాంతాలనుండి వచ్చే భక్తుల ఆకలిని వీలైనంతవరకు తీర్చడానికి నిత్యం ప్రయత్నం చేస్తున్నారు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం ట్రస్టు మరియు వృద్ధాశ్రమం నిర్వాహకులు.దాతల సకారంతో ప్రతి నెల అమావాస్య రోజున కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా ఆలయానికి వచ్చే భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం అమావాస్య సందర్భంగా రామలింగస్వామిని దర్శించి మొక్కులు తీర్చుకోడానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.వర్షం కారణంగా భక్తులు ఇబ్బంది పడకుండా ఉండడానికి గాను టెంట్లను,త్రాగు నీటిని ఏర్పాటు చేశారు.వందలమంది భక్తులకు అన్నదానం చేయడం తమకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని మర్యాద పూర్వకంగా కలిసిన మేడి హరికృష్ణ

*చిట్యాల రూరల్, జూలై 25, ప్రభాతవార్త:*



ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసరా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో చేస్తున్న వినూత్న సేవా కార్యక్రమాల వివరాలను హరికృష్ణ ఎమ్మెల్సీకి వివరించారు. సామాజిక సేవా రంగంలో ఆసరా సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని కొనియాడారు. సంస్థ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం

*కట్టంగూర్, జూలై 25, ప్రభాతవార్త,*



డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటికి సైకిల్ యాత్ర బృంధానికి కట్టంగూరులో ఘనస్వాగ్నత పలికారు. సిఐటియు మండల కన్వీనర్ పొడిచేటీ సులోచన, గోపాలమిత్ర జిల్లా నాయకులు చెరుకు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జాల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ నియోజక వర్గం కార్యదర్శి ముసుకు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి ప్రాణాలు కాపాడిన తిప్పర్తి పోలీసులు

*తిప్పర్తి జూలై 25ప్రభాత వార్త*



మండలం లోని అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ సమీపంలో రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న ఓ యువతని పోలీసులు కాపాడారు. రైల్వే ట్రాక్ పై అనుమానస్పదంగా తిరుగుతున్న యువతని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న తిప్పర్తి పోలీసులు 10 నిమిషాలలో ఘటన స్థలానికి చేరుకొని యువతిని ప్రాణాలతో రక్షి ంచారు అనంతరం ఆమెను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి ఎస్ఐ శంకరు కౌన్సిలింగ్ ఇచ్చారు

## సొంత నిధులతో.. చెరువు రోడ్డు మరమ్మతులు

*నిడమనూరు ప్రభాతవార్త జూలై 25*

నిడమనూరు మండలంలోని సోమవారిగూడెం ఊట్కూరు చెరువు కట్ట రోడ్డుతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువుగట్టుపై ఇరువైపులా ముండ్ల పొదలతో రహదారి మూసుక పోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తున్న చరక శ్రీను సొంత నిధులు 20 వేల తో ముళ్ల పొదలను తొలగించి రోడ్డు మరమ్మతులు చేశారు. ఊట్కూరు సోమవారం గూడెం చెరువు రోడ్డు తో 50 మంది కి పైగా రైతులకు రోడ్డు సౌకర్యం మెరుగవు తుంది. రోడ్డు బాగుపడడంతో రైతులకు రైతు సంఘం నాయకు డు చరక శ్రీనును పలువురు అభినందించారు.



# ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలి

**తెలంగాణ రాష్ట్ర మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**ఉరుమడ్లలో ఆయిల్ పామ్ తొలి గెలల కోత సందర్భంగా శిక్షణ కార్యక్రమం**

**చిట్యాల రూరల్, జూలై 25, ప్రభాతవార్త :** రైతులు ఆయిల్ పామ్ సాగు వైపుకు మొగ్గు చూపాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని తన వ్యవ సాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ తోటలో తొలి గెలల కోత సందర్భంగా నాణ్యత ప్రమాణాలపై ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రైతుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే తరహా పంటకు బదులు రైతులు ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలన్నారు. తాను స్వయంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నానని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో సాగు చేస్తే ఆదాయం పెరిగి ఆర్థికంగా బలోపేతం అవుతారని పేర్కొన్నారు. పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ సీనియర్ మేనేజర్ నర్రా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల సాగులో ప్రారంభ దశ నుంచే సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడితో ఆర్థికంగా ఎదగవచ్చని చెప్పారు. తోటకు నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలన్నారు. సమయానుకూలంగా ఎరువులను వినియోగిస్తూ తెగులుల నియంత్రణ వంటి అంశాల్లో రైతులు శ్రద్ధ వహిస్తే నాణ్యమైన దిగుబడి వస్తుందని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారిణి శ్వేత మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా తోటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సాంకేతిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, పతంజలి సీనియర్ ప్లాంటేషన్ ఆఫీసర్ నేలపట్ల నరేందర్, కొంగర వినయ్ కుమార్, క్షేత్ర సహాయకులు బోయ వంశీ, రైతులు మర్ల రవీందర్ రెడ్డి, కుకునూరి శ్రీకాంత్, సాంబిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు

**లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో విద్యార్థులకు టైలు, బెల్టుల పంపిణీ**




**చిట్యాల రూరల్, జూలై 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థుల మాదిరిగా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్ తెలిపారు. చిట్యాల మండలంలోని ఎలికట్టె, పిట్టంపల్లి, బోయగుబ్బ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో శుక్రవారం టైలు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు గౌరవంతో చదవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టాం అని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రేగులగడ్డ నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, సహాయ కార్యదర్శి పంతంగి కరుణాకర్ గౌడ్, గంగాపురం భాస్కర్ గౌడ్, రేగులగడ్డ చంద్రయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాంభూపాల్, శ్రీధర్, స్లీవ్, ఉపాధ్యాయులు జయంతిమాల, సికిందర్, గోపగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనాధికారుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**అభ్యర్థులు విధిగా నిబంధనలు పాటించాలి ..**

**అతిక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు తప్పవు**

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, జూలై 25 :** ఈనెల 27న నిర్వహించనున్న గ్రామ పాలనాధికారుల పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కు ముఖ్యమైన సూచనలు జారీ చేశారు. అభ్యర్థులు ఈ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేశారు. పరీక్ష వివరాలు: .. పరీక్ష తేదీ: 27072025 (ఆదివారం) .. పరీక్ష సమయం: ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు .. పరీక్ష కేంద్రం: నాగార్జున గవర్నమెంట్ డిగ్రీ కళాశాల (ఎ), ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో, హైదరాబాద్ రోడ్, నల్గొండ టౌన్, ముఖ్యమైన సూచనలు: .. సమయపాలన: అభ్యర్థులు ఉదయం 09:00 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ఉదయం 10:00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా హాలులోకి అనుమతించబడదు. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందు హాలులోకి అనుమతిస్తారు. .. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా తీసుకురావాలి. హాల్‌టికెట్‌పై ఒక ఫోటో అతికించాలి. అదనంగా, నామినల్ రోల్స్ కోసం ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం. ఫోటో లేని హాల్‌టికెట్‌ను తిరస్కరించబడతాయి. .. హాల్‌టికెట్ ప్రాముఖ్యత: హాల్‌టికెట్ జారీ చేయడం అనేది అభ్యర్థిత్వాన్ని తాత్కాలికంగా మాత్రమే అనుమతించినట్లు, తుది పరిశీలన తర్వాతే అర్హత నిర్ధారణ జరుగుతుందని గుర్తించాలి. నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్‌టికెట్‌ను భద్రపరచాలి. .. పరీక్షా కేంద్ర సందర్శన: పరీక్ష తేదీకి ఒకరోజు ముందుగా అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, స్థలాన్ని తెలుసుకొని తదనుగుణంగా ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రయాణ ఖర్చులు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇవ్వబడవు. .. అనుమతించబడిన వస్తువులు: అభ్యర్థులు _() నలుపు లేదా నీలం బాల్ పాయింట్ పెన్‌లు (ఇంక్/జెల్ పెన్‌లు అనుమతించబడవు), _() హాల్‌టికెట్, _() ఏదైనా ప్రభుత్వ ఐడీ కార్డు (ఉదా: ఆధార్ కార్డ్) మాత్రమే తీసుకురావాలి. .. నిషేధిత వస్తువులు: ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్ కాలిక్యులేటర్లు, లాగ్ టేబుళ్లు, వాలెట్లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్లు వంటివి తీసుకురావద్దు. మహిళలు జోలాలు/పర్సులు తీసుకురాకూడదు. వీటిని భద్రపరచే సౌకర్యం లేదు. .. పరీక్ష విధానం: పరీక్ష మొత్తం 100 మార్కులకు ఉంటుంది. ఇందులో ఐదు ప్రశ్నలు (ప్రతి ప్రశ్నకు 20 మార్కులు) ఉంటాయి. సమాధానాలు ప్రశ్న అడిగిన భాషలోనే (ఇంగ్లీష్/తెలుగు) రాయాలి. .. పరీక్షా హాలు నిబంధనలు: .. పరీక్ష ముగిసే వరకు హాల్‌ను వీడరాదు. .. హాల్‌టికెట్‌పై సంతకం పరిశీలకుడి సమక్షంలో చేయాలి. .. సమాధాన పుస్తకంపై అనవసరమైన విషయాలు, గుర్తులు, ప్రార్థనలు, మత చిహ్నాలు వ్రాయరాదు. ఇది మాల్‌ప్రాక్టీస్‌గా పరిగణించబడుతుంది. .. పరీక్ష అనంతరం సమాధాన పుస్తకాన్ని పరిశీలకునికి తప్పనిసరిగా అప్పగించాలి. అప్పగించకుండా వెళ్లిపోతే అభ్యర్థిత్వం రద్దయ్యే అవకాశం ఉంది. .. ఇతరులతో సంభాషణ, వస్తువుల మార్పిడి, అవాంఛిత ప్రవర్తన పూర్తిగా నిషేధించబడ్డాయి. గుర్తింపు పత్రాలలో మోసం, అవినీతిని అంగీకరించరు. అటువంటి అభ్యర్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తు పరీక్షలపై నిషేధం విధించవచ్చు. .. వ్యక్తిగత వివరాలు: సమాధాన పుస్తకంపై ముద్రించిన వ్యక్తిగత వివరాలను అభ్యర్థులు జాగ్రత్తగా పరిశీలించాలి. అభ్యర్థులు పైన పేర్కొన్న సూచనలను ఖచ్చితంగా పాటించి, పరీక్షను సజావుగా నిర్వహించడానికి సహకరించాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**నార్కట్‌పల్లి ప్రబాతవార్త జులై 25** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు పెన్నిధి అని అన్నారు కాంగ్రెస్ పార్టీ నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్. శుక్రవారం పట్టణ కేంద్రానికి చెందిన కందగ్ల శ్రీనివాస్‌కు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆయనకు అందజేసి మాట్లాడారు. అవసరమైన ప్రతిఒక్కరికీ ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇడుకుళ్ళ భిక్షమయ్య, దోసపాటి వేణు, ఇడుకుళ్ళ సంపత్ పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం



మోత్కూర్ జులై 25 ప్రభాతవార్త

పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందించి వారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి వై జె ఫంక్షన్ హాల్ లో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయని సహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ధైర్యం చేసి కొన్ని వేల కోట్ల రూపాయల ఖర్చు వచ్చిన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తూ నిత్యం ప్రజల మధ్యనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఆర్థికంగా ఎంత నష్టం జరిగినా పేదలందరికీ నిరంతరం రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతరం కొనసాగుతుందని రానివారు ఎలాంటి నిరుత్సాహానికి లోను కాకుండా ఎప్పుడైనా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో. స్థానిక తాసిల్దార్ జ్యోతి, ఎంపీడీవో బాలాజీ, స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సతీష్, డిప్యూటీ తాసిల్దారు ఉపేందర్ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంచాలి



బీబీనగర్, జులై 25 ప్రభాతవార్త:

విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు గ్రంథాలయ పుస్తకాలను వారికి అందుబాటులో ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ అన్నారు. మండలంలోని వెంకిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకిర్యాల, బట్టుగూడెం కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఎఫ్ఎల్ఎన్, విద్యార్థుల నమోదుపై సమీక్షించారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంచడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్య వ్యవస్థ విద్యార్థి భవిష్యత్తుకు పునాది లాంటిదని, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థి పఠనంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రంథాలయం ఏర్పాటు, ఆవశ్యకత, ప్రయోజనాలు వివరించారు. శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, డిఆర్పీ లు వెంకటేశ్వర్లు, రాములు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకి అవగాహన కల్పించాలి



సూర్యాపేట జూలై 25 ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకి అవగాహన కల్పించేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని పి హెచ్ సి ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆస్పత్రి లో వైద్య సేవలు తీసుకుంటున్న నేపాలు నుండి వలస వచ్చిన భవాని దేవి, మునగాల వాసి వెంకట్రాములు తో మాట్లాడి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. టి హబ్, ఫార్మసీ స్టోర్, లేబర్ రూమ్ పరిశీలించారు.. శుక్రవారం మునగాల మండల కేంద్రం లోని జడ్పీ హెచ్ ఎస్ పదవ తరగతి లో జరుగుతున్న తెలుగు సబ్జెక్ట్ ని విద్యార్థులచే చదివిపించారు అలాగే తెలుగు పదాలు చెప్పి విద్యార్థులతో రాపించారు. మాతృ భాష అయిన తెలుగు భాషపై విద్యార్థులు పట్టు సాధించాలని అలాగే బేసిక్ మ్యాథ్స్ కుడా చేసేలా విద్యార్థులను తయారు చేయాలని ఉపాధ్యాయులకి తెలిపారు. పదవ తరగతిలోనే ఇంటర్ ఎంపీసి చదవాల, బై పి సి చదవాలా, ఇంకా ఏమైనా చదవాలా అని నిర్ణయించుకొని దానికి అనుగుణంగా ఇప్పటినుండే చదవాలని తెలిపారు. విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ బాగా ప్రాక్టీస్ చేయాలని బాగా ప్రాక్టీస్ చేస్తే పర్ఫెక్ట్ గా సబ్జెక్ట్ పై అవగాహన ఏర్పడుతుందనిఅన్నారు. విద్యార్థులకి ప్రాక్టీస్ చేసేందుకు నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటినారు. భూ భారతి అర్జీలను జిల్లా కలెక్టర్ మునగాల తహసీల్దార్ కార్యాలయంలో పరిశీలించి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీలు పరిష్కరణ కొరకు గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి లో పరిశీలించేందుకు రెండు బృందాలు ఏర్పాటు చేసి వేగవంతంగా పరిష్కరించాలని అంతకుముందు అర్జీల వారీగా రికార్డులు జతపర్చాలని తెలిపారుజిల్లాలో యూరియా, డి ఎ పి కొరత లేదని సరిపోను నిల్వలు ఉన్నాయని, ఈ వారంలోపు ఇంకా దిగుమతి అవుతుందని యూరియా ఎం ఆర్ పి ధర కే కొనుగోలు చేయాలని రైతులకి సూచించారు. వ్యవసాయ అధికారులు నానో యూరియా పట్ల రైతులకి అవగాహన కల్పిస్తే సాగు ఖర్చులు తగ్గుతాయని కలెక్టర్ అన్నారు. మునగాల మండలంలో 5700 ఎకరాలు లో ప్రతి, 760 ఎకరాలులో వరి సాగు చేసారని ఇప్పటికే మొదటి విడత కింద అందరికి యూరియా పంపిణీ చేశామని ఇంకా మండలంలో 5200 యూరియా సంచులు ఉన్నాయని ఈ స్టాక్ ఇంకా 20 రోజులకి సరిపోతుందని ఇంకో నాలుగు ఐదు రోజులలో మార్కుఫెడ్ నుండి లోడ్లు వస్తాయని మండల వ్యవసాయ అధికారి కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, మెడికల్ అధికారి రవీందర్, వ్యవసాయ అధికారి రాజు, ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ లు రామారావు, మంజుల, ఉపాధ్యాయులు విద్యా భవాని, అధికారులు, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన

చౌటుప్పల్, జూలై 25 ప్రభాతవార్త



శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ శాఖ, ట్రినిటీ విద్యా సంస్థల సౌజన్యంతో ఆలయ కమిటీ పర్యవేక్షణలో భవానీ అమ్మవారికి మహిళలు సామూహికంగా కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి ఆలయానికి వచ్చిన మహిళా భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు, పూలమాలలతో అలంకరించిన అనంతరం మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అదే విధంగా మూడో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించడం జరుగుతుందని, మహిళా భక్తులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులురాలు వెన్‌రెడ్డి సంధ్య, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని మంజుల, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిబి. కృష్ణారావు, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ల సంధ్య, కోశాధికారి పోలోజు శ్రీలత, ఆలయ ధర్మకర్తలు కాంసెట్టి చంద్రశేఖర్‌గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి, తూర్పాటి నర్సింహా, మహిళా భక్తులు చింతల విజయలక్ష్మీ, బత్తుల లత, సందగళ్ల విజయ, మునుకుంట్ల పద్మ, ఉప్పల కుసుమ, కొసనం అనురాధ, బొడ్డు నిర్మల, ముటుకుల్లోజు నీరజ, దాడి పద్మ, కొంపల్లి లక్ష్మీ, వనం మమత, సువర్ణ, అనూష, యామిని, పారిజాత, నిమ్మల అందాలు, గర్దాసు లక్ష్మీ, బొబ్బిళ్ల సుజాత, అయ్యాడపు రజిత, బొడ్డు నిర్మల, ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ, పార్సి నికిత, శైలజ, యశోద, స్వప్న, పబ్బు మౌనిక, సురోజు శోభారాణి, గట్టు సుక్కుబాయి, పోలోజు జయశ్రీ, పోలోజు వాణి, దాచెపల్లి లక్ష్మీ, బద్దం స్వప్న, గద్దం రమ, కటకం సునిత, ముటుకుల్లోజు విజయ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలి



ప్రభాతవార్త, వడిగూడెం,(సూర్యాపేట)

హైదరాబాద్ సచివాలయం నుంచి శుక్రవారం అన్ని జిల్లాల స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్లు పంచాయతీ అధికారులతో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షంలో నానడం వల్ల అంగన్వాడి భవనాలలో పెచ్చులు ఊడే ప్రమాదం ఉందని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అటువంటి భవనాలను గుర్తించి తక్షణం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేని చోట ప్రైవేట్ భవనాలలోకి మార్చాలన్నారు. రాత్రి వేళల్లో తేళ్ళు, జెర్రులు, పాములు వంటి విష పురుగులు అంగన్వాడి కేంద్రాల్లోకి వచ్చే ప్రమాదముందని నిశితంగా పరిశీలించాలన్నారు. కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం లక్షణం వల్ల కొన్నిచోట్ల చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటిని ఏ రకంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే రకంగా అంగన్వాడి కేంద్రాలను శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అధికారులు అంగన్వాడి కేంద్రాలను విధిగా సందర్శించాలన్నారు. అంగన్వాడీల్లో హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. నవంబర్ 19 లోపు నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. దేశంలో అంగన్వాడి సేవలను ప్రవేశపెట్టిన ఇందిరా గాంధీ జయంతి నవంబర్ 19 అదే రోజు వేయి నూతన అంగన్వాడీ భవనాలను ప్రారంభించుకునే విధంగా నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిధులు సరిపోకపోతే అదనపు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫీడింగ్, టీచింగ్, అటెండెన్స్ మీద యంత్రాంగమంతా దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, డీఆర్డిఏ పిడి వి అప్పారావు, పంచాయతీరాజ్, సంక్షేమ, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

*మధిర జూలై 25 ప్రభాతవార్త*



మధిర రైల్వే జిఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధిర మోటమర్రి రైల్వే స్టేషన్లో మధ్య వైరా నది బ్రిడ్జిపై గుర్తుతెలియని వ్యక్తి ఏదో రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. సమాచారాన్ని తెలుసుకున్న జి ఆర్ పి పోలీసులు హెచ్ సి ఎస్ వేణుగోపాల్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతుడుగుర్తుతెలియని వ్యక్తి వయస్సు 45 .ఎత్తు 5 .6 .నలుపు తెలుపు రంగు జుట్టు ,నలుపు రంగు కలిగి ఉన్నాడని. సదరు వ్యక్తి దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదనీ, ఇతను ధరించిన తెలుపు రంగు టీ షర్టు పై కారు గుర్తుకే ఓటు వేద్దాం మన కందాలను గెలిపించుకుందాం పాలేరు నియోజకవర్గం అని రాసి ఉన్నదని. అతని ఎడమ మోకాలి క్రింద పాదం వరకు తెల్లటి బ్యాండేజ్ చుట్టి ఉన్నదని హెడ్ కానిస్టేబుల్ గోపాల్ రెడ్డి తెలిపారు. కేసును ఖమ్మం ఎస్ హెచ్ ఓ కే. శ్రీనివాసరావు కేసు రిజిస్టర్ చేయగా .మధిర అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతున్ని ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ ద్వారా మధిర ప్రభుత్వ ఆసుపత్రి యందు శవగారానికి తరలించటం జరిగినది . మృతుని ఆచూకీ తెలిసిన వారు ఈ కింది ఫోన్ నెంబర్లకు 9848114202, 9963641484. సమాచారం అందించాలని కోరారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన



*తల్లాడ, జులై 25, ప్రభాతవార్త*

గత వారం రోజుల నుండి యూరియా కోసం రైతులు ఆందోళనతో ఉండగా శుక్రవారం సొసైటీ కార్యాలయానికి యూరియాతో లారీ చేరుకోగా రైతులు పరుగులు తీశారు. ఏడు గంటలకే లారీ వచ్చిందనే సమాచారం తెలుసుకున్న రైతులు వంద మందికి పైగా హాజరు కాగా 450 యూరియా బస్తాల్లో 250 బస్తాలు మిట్టపల్లి సొసైటీకి తీసుకెళ్ళేందుకు సిద్ధమవుతుండగా రైతులు యూరియాను నల్లబజార్‌కు తరలిస్తున్నారని ఆరోపిస్తూ బిజెపి నాయకుడు ఆపద వెంకట రామారావు ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఆందోళన చెందుతుండగా వేరే సొసైటీల్లో పుష్కలంగా వస్తుండగా పెద్ద సొసైటీ అయిన తల్లాడకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఏడి శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎస్ఐ ఎన్. వెంకట కృష్ణ సొసైటీ వద్దకు చేరుకుని ఉన్నతాధికారులతో మాట్లాడి తల్లాడలోనే యూరియా బస్తాలను రైతులకు అందజేయడంతో రైతులు శాంతించారు.

## కాంగ్రెస్ నాయకులు పరామర్శ



*తల్లాడ, జులై 25, ప్రభాతవార్త*

ఇటీవల మృతిచెందిన మండల పరిధిలోని నూతనకల్‌కు చెందిన కళ్యాణపు శ్రీను కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, రాయల రాము, అడపా అనిల్, కటికి కిరణ్, కళ్యాణపు వెంకటయ్య, వీరబాబు ముదిరాజ్, తోట శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులున్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*అనంతగిరి జులై 25 ప్రభాత వార్త:*



రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటన ద్వారా కోరారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు 656 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంవత్సరం కాలంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు,కార్డుల్లో నూతన పేర్లు జత చేయడం చేపట్టినట్లు తెలిపారు.ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో రేషన్ కార్డులు లేని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇక నుంచి ఆ సమస్యలు తీరిపోతాయని చెప్పారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం ఉచితంగా పోషక విలువలు కలిగి పోర్టిఫైడ్ సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు. గ్రామాల వారిగా అధికారులు ప్రజలందరికీ రేషన్ కార్డులు అందిస్తారని పేర్కొన్నారు.

## ముచ్చర్ల లోతట్టు ప్రాంతంలోని ఇళ్లల్లోకి వరద నీరు

*కామేపల్లి,జూలై 25 ప్రభాత వార్త:*



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో కామేపల్లి మండలం ముచ్చర్లలో లోతట్టు ప్రాంతంలోని ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు.ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద,మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడం కారణంగా ఎక్కడ కక్కడ ఇళ్లల్లోకి నీరు చేరాయి. మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి నీరు చేరిన ఇళ్లను పరిశీలించారు.అధికారులు స్పందించి మురుగు కాలువల్లో పూడిక తీత పనులను చేపట్టా లని శుక్రవారం ఆమె డిమాండ్ చేశారు.

## వృద్ధురాలిపై అత్యాచారయత్నం వ్యక్తిపై కేసు

*బూర్గంపహాడ్, జూలై 26, ప్రభాతవార్త:*

బిక్షాటన చేసుకునే వృద్ధురాలిపై అత్యాచారయత్నం చేసిన వ్యక్తిపై బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది . ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం 62సం. వయస్సు గల మహిళ వృత్తిభిక్షాటన చేస్తూ మణుగూరు చెందిన ఆమె భిక్షాటనకై పాల్వంచ బస్టాండ్ లో ఉండగా గత రాత్రి సుమారు 2.30 గం.,ల సమయంలో సుమారు 40 45సం.రాల వయస్సు గల ఒక వ్యక్తి పసుపు రంగు ట్రాలీ ఆటోలో వచ్చి ఆమెతో మాటలు కలిపి నన్ను ఎక్కడికి వెళ్తున్నావ్ అని అడిగి, నేను సారపాక వెళ్ళాలని చెప్పగా, సదరు వ్యక్తి తను కూడా సారపాక వైపే వెళ్తున్నా అని చెప్పి,సారపాక లో దింపుతానని చెప్పి ట్రాలీ ఆటోలో ఎక్కించుకొని.అక్కడి నుండి వస్తుండగా సారపాక పల్లె ప్రకృతి వనం దగ్గరికి వచ్చేసరికి రాత్రి సుమారు 3.15 గం.ల సమయంలో సదరు వ్యక్తి తన ట్రాలీని రోడ్డు దింపి అడవిలోకి ఆటోను ఆపి తనను అత్యాచారయత్నం చేయబోయాడని తను అరిచేసరికి అక్కడి నుంచి పారిపోయాడని బాధితురాలు ఫిర్యాదు లో పేర్కొనడంతో వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా సింగం వెంకన్న

*కామేపల్లి,జూలై 25 ప్రభాతవార్త :*



తెలంగా రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం ఉపాధ్య క్షులుగా కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన సింగం వెంకన్న నియమితులయ్యారు.వెంకన్నను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఇరిగిజ్జ మురళీ కృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందం పాండు శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల ఇన్చార్జిగా నియమిస్తూ అదనపు బాధ్యతలు అప్పగించారు.వెంకన్న నియామకం పట్ల వంశరాజ్ కుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.కాగా సంఘాభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఇన్చార్జిగా నియమితులై సింగం వెంకన్న అన్నారు.

## ఉపాధిహామీ సోషల్ ఆడిట్‌కు సహకరించాలి



*మేళ్లచెరువు జూలై 25 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండలస్థాయి సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో నేటి నుంచి 16వ విడత సామాజిక తనిఖీ బృందం 2024..25 సంవత్సరంలో జరిగిన రూ.4 కోట్ల 40 లక్షల ఉపాధి హామీ పనుల గురించి ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో తనిఖీ బృందంవారు వివరంగా తనిఖీలు చేస్తారని, గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. వనమహోత్సవం, స్థానిక సంస్థల ఎన్నికలు, వివిధ అభివృద్ది కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా చర్చి ంచారు. సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో ఆగస్ట్ 4వ తేదీన మండల పరిషత్ ప్రాంగణంలో మండలస్థాయి సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ స మావేశంలో ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్,పంచాయితీరాజ్ ఏఈ చింతలచెరువు గోపి,ఏపిఓ కన్నెకంటి శైలజ,ఈసి అల్లుబెల్లి సందీప్‌రెడ్డి, ఎస్ఆర్‌పి సురేంద్రబాబు,మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపుపవన్‌కుమార్,షేక్ మోసిన్,గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, రషీద్, రామకృష్ణ, సునిత, వెంకటేశ్వర్లు, శ్యాం కుమార్,దీప్తి,రాజశేఖర్‌రెడ్డి, రాంబాబు, కృష్ణవేణి, అశ్విని,కృష్ణ,సైదావతి,వెంకటరెడ్డి,అరుణ,బోయనాయక్,వీరయ్యతోపాటు తనిఖీ బృందం,ఎస్ఆర్‌పిలు,బిఆ ర్‌పిలు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మేళ్లచెరువు మండల ఎంపివోగా జగదీష్‌కుమార్

*మేళ్లచెరువు జూలై 25 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ పంచాయితీ అధికారిగా కుడుముల జగదీష్‌కుమార్ బాధ్యతలను చేపట్టారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అమలు చేసేందుకు, మండలంలోని 14 గ్రామ పంచాయితీల అభివృద్ది కార్యక్రమాలకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీతోపాటు మండలపరిషత్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయం లో ఘనంగా గోపూజ



*హుజూర్‌నగర్ రూరల్,జూలై 25,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో గోపూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజల పూజలు,అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తం గా అర్చకులు జరిపించారు. గోపూజ సందర్భంగా దేవాలయంలో శ్రీ కోదండరామ స్వామి భజనమండలి వారిచే భజనకార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్‌యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్,పెనుబెల్లి హనుమంతరావు,ఆలయ అర్చకులు హరీష్ కుమారాచార్యులు,ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు,యరగాని గోపాలం, ఉపేంద్ర, దొంగరి రాజ్యలక్ష్మి,మాడుగుల లింగయ్య,ములుగు భాస్కర్,గింజల నరేందర్‌రెడ్డి,జూలకంటి ఉపేందర్,మంచాల శ్రీధర్,చెన్ను శ్రీనివాసరెడ్డి, సంగంరెడ్డి వీరారెడ్డి, నీలా సాయికుమార్,పేరబోయిన వీరయ్య,రేపాల రమేష్,ఉప్పతల ఉదయ్ శ్రీ,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయాలి

*కారేపల్లి జూలై 25 ప్రభాతవార్త*

ఇటీవల రెవిన్యూ సదస్సులోభూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్ సింగరేణి మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు.